# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 13 | సోమవారం 13-01-2025 | పేజీలు : 12 | వెల-6





## RGM COLLEGE OF ENGINEERING & TECHNOLOGY

NANDYAL -518501, A.P

EDUCATION FOR PEACE
(ESTD-1995)



### Rankings and Accolades:

- **Autonomous Status** since 2010
- **NBA Accreditation:** Accredited 7 times by NBA for all eligible UG programs
- **NAAC Accreditation:** Accredited by NAAC in 2012 with A Grade and with $A^+$ Grade in 2017 and 2024
- **NIRF Rankings** since 2020
- **Centers of Excellence:** Established SIEMENS TSDI Center in association with APSSDC and two CM Skills Centers in association with Govt. of A.P.
- **UGC Recognitions:** 'College with Potential for Excellence' (CPE) status and DDU KAUSHAL Kendra
- **Innovation and Research:** Established three Incubation Centers and have ongoing and completed R&D projects worth over five crores

www.rgmcet.edu.in principal@rgmcet.edu.in

08514 - 275201/203/204

# స్వామి వివేకానంద జయంతి, వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన : డోన్ డివిజన్ యూటియఫ్



పల్లె వెలుగు డిసెంబర్ :12 డోన్ పట్టణం యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జాతీయ యువజన దినోత్సవం గా స్వామి వివేకానంద జయంతి, ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార వాణి ' ఐక్య ఉపాధ్యాయ' పత్రిక ప్రధాన సంపాదకులుగా పత్రిక నిర్వహించిన మైనేని వెంకట రత్నం వారి వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకట సుబ్బారెడ్డి, పూర్వ జిల్లా గౌరవాధ్యక్షులు బాబు,జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యం శెట్టి, డోన్ మండల అధ్యక్షుడు లక్ష్మీ నాయక్,ప్రధాన కార్యదర్శి గోపాల్, ప్యాపిలి అధ్యక్షుడు నాయుడు వారి చిత్రపటాలకు పూలమాల సమర్పించి నివాళులర్పించారు. అతి చిన్న వయసులోనే ఆధ్యాత్మిక మార్గంలో అడుగు పెట్టిన మహనీయుడు వివేకానంద అని, ఓడిపోతానన్న భయంతో ప్రయత్నించకపోవడం కన్నా, ప్రయత్నించి ఓడిపోవడం మేలు అంటూ యువతకు స్ఫూర్తి నింపి, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. అలాగే మైనేని వెంకట రత్నం పోరాటాలకు పదునుపెడుతూ, విద్యా రంగంలో వస్తున్న మార్పులకు ప్రత్యామ్నాయం చూపుతూ విద్యా విషయక పత్రికల్లో సాటిలేని మేటి పత్రికగా తీర్చిదిద్దారు. ఐక్య ఉపాధ్యాయ పత్రికలో ఉద్యమ వార్తలే కాక ప్రశ్నోత్తరాలు, గుసగుసలు శీర్షికలతో పాటే విద్యా రంగం ఎదుర్కొంటున్న సమస్యలు నిరంతరం అధ్యయనం చేస్తూ, ఉపాధ్యాయుల్లో ఉద్యమ చైతన్యం, సృజనాత్మకత, సామాజిక స్పృహ పెంపొందించేలా ఆయన రచనలు వుండేవి. గుసగుసలు శీర్షిక అవినీతి అధికారుల గుండెల్లో రైళ్ళు పరుగేత్తిన్చేది. చివరగా అయన 1990 జనవరి 12న నెల్లూరు లో జరిగిన జన విజ్ఞాన వేదిక చెకుముకి ప్రారంభ సన్నాహక సమావేశంలో



పాల్గొని, పత్రిక ఎలా నిర్వహించాలా అని పలు సూచనలు చేసి, నెల్లూరు నుండి విజయవాడ వెళ్తూ, మార్గ మధ్యలో రైల్లో గుండెపోటు వచ్చి, ఒంగోలులో చికిత్స పొందుతూ మరణించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామ్మూర్తి, భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రసాద్,లతీఫ్, సర్వజ్ఞ మూర్తి, అంజనప్ప, చంద్రమోహన్,రాజా కుల్లాయప్ప, పాల్గొన్నారు

# నగర సుందరికరణకు పెద్దపీట





## సరికొత్త సొబగులు అద్దుకుంటున్న హేలాపూరి

## ఆకర్షణీయంగా రోడ్డు డివైడర్లు

## స్వచ్ఛ ఏలూరే అందరి లక్ష్యం కావాలి

**డివైడర్ల సుందరీకరణ లో భాగంగా పెయింటింగ్ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఏలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బడేటి రాధకృష?య్య (చంటి) , జిల్లా ఎస్పీ శ్రీ కె ప్రతాప్ శివ కిషోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి**

ఏలూరు చీఫ్ బ్యూరో,జనవరి 12: పల్లె వెలుగు

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు స్వఛభారత్ భారత్ లో భాగంగా మన ఏలూరు మన పరిశుభ్రత అనే కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఏలూరు పట్టణ సుందరీకరణలో భాగంగా ఆదివారం ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధ కృష?య్య (చంటి) , జిల్లా ఎస్పీ శ్రీ కె ప్రతాప్ శివ కిషోర్, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి , కోప్షన్ సభ్యులు ఎస్ యం ఆర్ పెదబాబు లతో పాటు పలువురు వాలంటరీలు సుమారు 50 మంది పోలీస్ సిబ్బంది కలిసి ఏలూరు ఫైర్ స్టేషన్ సెంటర్ నుంచి ఉన్న డివైడర్ను నుండి ఏలూరు జిల్లా ప్రజా పరిషత్ ఆఫీసు వద్ద వరకు ఉన్నటువంటి డివైడర్లను సుందరీకరణ లో భాగముగా పెయింటింగ్ కార్యక్రమం లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏలూరు శాసనసభ్యులు రాధా కృష?య్య (చంటి )మాట్లాడుతూ మన ఏలూరు మన పరిశుభ్రతకు సంబంధించి కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. తద్వారా మన నగరాన్ని సుందరీకరణ చేసుకోవాలన్నారు. వ్యాపారస్తులు నగరవాసులు మనమే పరిశుభ్రంగా ఉంచుకొని నగరాన్ని ఆహ్లాదకరంగా ఉంచేందుకు కృషి చేద్దామన్నారు. ఇష్టానుసారం వాల్ పోస్టర్లు వ్రాతలతో ఎక్కడబడితే అక్కడ చేసే కార్యక్రమాలను నిలుపుదల చేయాలని లేని పక్షంలో మొదటి విడతగా జరిమానా విధించడం జరుగుతుందని రెండోసారి అటువంటి చర్యలు కనబడితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు ఖర్చు చేసి నగర సుందరి గాని తీసే కార్యక్రమాలు చేస్తుంటే వాటిని బాధ్యతారహితంగా పాడు చేస్తే ఊరుకునేది లేదన్నారు.జిల్లా కలెక్టర్ కె. వెట్రీసెల్వి మాట్లాడుతూ మన నగరం మన ఆస్తి అనే సామాజిక స్పృహతో ఏలూరు నగర అభివృద్ధి, సుందరీకరణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వఛ్ేఏలూరుగా హేలపూరి నగరాన్ని తీర్చిదిద్దే కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. విచ్చలవిడిగా గోడలపై, రోడ్ల డివైడర్లు పై పోస్టర్లు, ఇతర రాతలతో నగర అందాన్ని చెడగొట్టవద్దని హితువు పలికారు. ఏలూరు సుందరీకరణకు, నగరాభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేయడం జరుగుతుందన్నారు.

జిల్లా ఎస్పీ కె. పి.ఏస్.కిషోర్ మాట్లాడుతూ పరిశుభ్రమైనటువంటి నగరంగా ఏలూరును తీర్చిదిద్దేందుకు ఇటువంటి సుందరీ కారణమైనటువంటి కార్యక్రమంలో పాలు పంచుకోవడం చాలా ఆనందదాయకంగా ఉందన్నారు.

మన చుట్టూ ఉన్నటువంటి ప్రాంతం పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యవంతమైనటువంటి సమాజాన్ని నిర్మించుకోవచ్చునన్నారు. ప్రజలందరూ తమ చుట్టుప్రక్కల ఉన్నటువంటి ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సుందరీకరణమైనటువంటి పనులను చేయడమే కాదు దాన్ని కాపాడుకోవడం కూడా ప్రజల యొక్క బాధ్యతని పేర్కొన్నారు. గౌరవ ప్రధానమంత్రి ఏర్పాటు చేసిన స్వఛభారత్లో దేశవ్యాప్తంగా నెంబర్ వన్ గా ఏలూరు నగరం ఉండాలని, ఇటువంటి కార్యక్రమాలలో పోలీసు వారి యొక్క పూర్తి సహాయ సహకారాలను అందిస్తామన్నారు.



జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త శుద్ధి పనుల్లో దేశానికే ఏలూరు నగరం ఆదర్శంగా నిలిచేలా ప్రతి ఒక్కరూ పాటుపడలన్నారు. ప్రభుత్వం ఎన్నో లక్షలు వెచ్చించి నగర సుందరీకరణ పనులు చేపట్టి ఆకర్షణీయంగా

తీర్చిదిద్దుతోందన్నారు. పలువురు విచ్చలవిడిగా అనధికార

హోర్డింగ్లు, ఫ్లెక్సీలు, డిజిటల్ బ్యానర్లతో నగర అందాన్ని

చెడగొడుతున్నారని అటువంటి చర్యలకు పాల్పడే వారిపై 1997 యాక్ట్ ప్రకారం నగర

సుందరీకరణకు ఆటంకం కల్గించే వారిపై నగరపాలక సంస్థ,పోలీసు వారు చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు.

కార్యక్రమంలో ఏలూరు డిఎస్పి శ్రీ డి శ్రావణ్ కుమార్ ఏలూరు 3 టౌన్ ఇన్స్పెక్టర్ కోటీశ్వరరావు, ఏలూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు, ఈడ డిఈఈ ఎన్.రామారావు, సిబ్బంది భూషణం,శ్రీకాంత్,పాండురంగారావు,ఏలూరు నగర పాలక సంస్థ మేనేజర్ సి హెచ్. వి.మూర్తి, డిఇఇ వి.తాతబ్బాయి,సాంబశివరావు,రాజేష్,శానిటరీ ఇన్స్పెక్టర్లు ఏడుకొండలు, స్టీఫెన్ రాజు, ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ వైస్ చైర్మన్ కొట్రికె హరికిషన్ ని పరామర్శించిన మన్నే సుబ్బారెడ్డి



పల్లె వెలుగు డిసెంబర్ 12 డోన్ మున్సిపల్ వైస్ చైర్మన్ కొట్రికె హరికిషన్ ఇటీవల ప్రమాదానికి గురి కావడంతో వారిని స్వగృహం నందు ఆరోగ్య పరిస్థితిని పరామర్శించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, ధర్మవరం మన్నే చిన్న నాగిరెడ్డి, బి.జె.పి రమణ పరామర్శించారు.

## గోకులం షెడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి.



మంత్రాలయం పల్లె వెలుగు ప్రతినిధి. మంత్రాలయం మండల పరిధిలోని సౌలహళ్లి గ్రామంలో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి గోకులం షెడ్డును ప్రారంభించారు. కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు జి.భీమారెడ్డి, మండల ఇన్చార్జ్ సీవీ విశ్వనాథ్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు సాయం

### అందించడమే నిజమైన పండుగ



డోన్ పల్లె వెలుగు డిసెంబర్ 12 నిరుపేద కుటుంబాలకు సాయం అందించడమే నిజమైన సంక్రాతి అని, ప్రతి పేద కుటుంబం పండుగను సంతోషంగా జరుపుకోవాలని స్ఫూర్తి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు స్ఫూర్తి మధు అన్నారు. సంక్రాతి పండుగని పురస్కరించుకొని దాతల సహకారంతో సంస్థ సభ్యులు డోన్ పట్టణంలో గుర్తించిన కొన్ని నిరుపేద కుటుంబాలకు పదిహేను రకాల పండుగ సరుకులతో కూడిన సంక్రాతి కిట్లను అందించారు. కిట్లను అందుకున్న నిరుపేద కుటుంబాల వారు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ పండుగ సరుకులకు సహకారం అందించిన దాతలకు, స్ఫూర్తి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సంక్రాతి కిట్లకు సహకారం అందించిన ప్రతి దాతకు స్ఫూర్తి సభ్యులు పేరు పేరున ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సభ్యులు చంద్ర, భాస్కర్, నారాయణ స్వామి, మోహన్ రెడ్డి, లలిత హొటల్ శివ, మారెళ్ల వాసు, రామాంజినేయులు, మునీంద్ర, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నంద్యాల ప్రతినిధి. జనవరి 12 . పల్లె వెలుగు నంద్యాల పట్టణంలోని విజయవాణి పబ్లిక్ పాఠశాలలో 2003 వ సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయులు రాజమల్లయ్య, నారాయణమూర్తి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ ఉన్నత స్థానాల్లో ఉండడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకున్నారు. అనంతరం వారు ఉపాధ్యాయులను సన్మానించారు.



# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 13 | సోమవారం 13-01-2025 | పేజీలు : 12 | వెల-6


# విశాఖలో గ్రావెల్ దొంగలు



- రాజకీయ నేతల పేరుతో అక్రమాలు
- యథేచ్ఛగా గ్రావెల్, మట్టి తవ్వకాలు
- ఆనందపురం మండలంలో జేబులు
- నింపుకుంటున్న మట్టి మాఫియా
- గుర్రంపాలెం ఏపీఐఐసీ లేఅవుట్‌లో
- ప్లాట్ల ఫిల్లింగ్ పేరుతో విక్రయాలు

జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కొండలపై గ్రావెల్ దొంగలు పడ్డారు. ఎక్సవేటర్లతో యథేఛగా గ్రావెల్ తవ్వకుని విక్రయిస్తున్నారు. రాత్రికి రాత్రే యంత్రాలతో కొండలు డొలిచేస్తున్నారు. రాత్రిపూట, తెల్లవారుజామున ఈ దందా దర్జాగా సాగుతోంది. గత ప్రభుత్వంలో వైసీపీ నేతల అండతో రెచ్చిపోయిన గ్రావెల్ మాఫియా కూటమి అధికారంలోకి వచ్చినా అక్రమాలు కొనసాగిస్తోంది.గత ఏడాది డిసెంబరు వరకు వర్షాలు కురవడం కొండల తవ్వకాలకు అనువుగా మారింది. ఆనందపురం మండలం తర్లువాడ, నగరపాలెం, శొంఠ్యాం, గిడిజాల, చందక, రామవరం, గండిగుండం, కుశలవాడ, దబ్బంద తదితర గ్రామాలు, పెందుర్తి పరిథిలోని నరవ, గుర్రంపాలెం తదితర గ్రామాల్లో గ్రావెల్ తవ్వకాలు పెచ్చుమీరుతున్నాయి. తర్లువాడ పంచాయతీ నగరపాలెం సర్వేనంబరు 165లో ఉన్న కొండను అదే గ్రామానికి ఓ వ్యక్తి రాత్రిపూట తవ్వి తరలిస్తున్నారు. ఉదయం కొండ వద్దకు వెళితే... ఆనవాళ్లు మినహా ఎవరూ కనిపించరు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రెచ్చిపోయిన ఈ వ్యక్తి ఇప్పుడూ అదే జోరు కొనసాగిస్తున్నాడు. ఇతడికి కూటమి పార్టీలకు చెందిన చోటా నాయకులు, రెవెన్యూ, పోలీసుల అండ ఉందనే ఆరోపణలున్నాయి. శొంఠ్యాంలో స్థానిక ప్రజాప్రతిని?థికి గనుల శాఖ భారీ జరిమానా విథించినా అతడి అనుచరులు అక్రమాలను ఆపలేదు. గిడిజాల కొండ నుంచి వేల క్యూబిక్ మీటర్ల గ్రావెల్ తవ్వి విక్రయించిన మరికొందరు స్థానిక నాయకులు రూ.కోట్లు సంపాదించారు. జాతీయ రహదారికి ఆనుకుని వాణిజ్య సముదాయాలు, లేఅవుట్‌లు, ఇళ్ల నిర్మాణాలకు భారీగా గ్రావెల్, మట్టి అవసరం కావడంతో అక్రమార్కుల పండ పండుతోంది.

## నేడు, రేపు
# నారావారిపల్లెలోనే సీఎం



తిరుపతి, సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఏటా ఆనవాయితీ ప్రకారం సీఎం చంద్రబాబు ఆదివారం తమ స్వగ్రామైన తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నారావారి పల్లె చేరుకున్నారు. పురపాలక మంత్రి పొంగూరు నారాయణతో కలిసి సీఎం విజయవాడ నుంచి విమానంలో సాయంత్రం 4.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యేలు, కలెక్టర్ వెంకటేశ్వర్, డీఐజీ శేముషీ బాజ్‌పాయ్, ఇన్‌చార్జి ఎస్పీ మణికంఠ తదితరులు ఘన స్వాగతం పలికారు. రాత్రి 7 గంట లకు ఆయన నారావారిపల్లె చేరుకున్నారు. ఆయన సతీమణి భువనేశ్వరి శనివారమే స్వగ్రామం చేరుకోగా.. లోకేశ్ తన సతీమణి బ్రాహ్మణి, తనయుడు దేవాన్ష్‌తో కలసి ఆదివారం వచ్చారు. తల్లి, భార్యా బిడ్డలతో కలిసి సాయంత్రం నారా వారిపల్లె సమీపంలోని శేషాపురం వెళ్లి.. శేషాచల లింగేశ్వరాలయాన్ని సందర్శించి పూజలు జరిపారు. అనంతరం కందులవారిపల్లి వెళ్లి అక్కడ వినాయకుడి ఆలయంలో పూజలు జరిపారు. తర్వాత ఆ గ్రామంలోనే ఉన్న చంద్రబాబు సోదరి హైమావతి నివాసానికి వెళ్లారు. కాగా.. చంద్రబాబు తన కుటుంబ సభ్యులతో కలిసి 15వ తేదీ వరకూ అక్కడే గడుపుతారు.

# ఆరు నెలల్లో 3,750 కి.మీ రోడ్లు..

## 22,500 మినీ గోకులాల నిర్మాణం: పవన్ కల్యాణ్



ఆరు నెలల కూటమి ప్రభుత్వ పాలనలో సీసీ రోడ్ల నిర్మాణంలో రికార్డులు సృష్టించామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వంలో పంచాయతీరాజ్ శాఖ ముఖ్యమైన మైలురాయి సాధించిందని పేర్కొన్నారు. వైసీపీ ఐదేళ్ల కాలంలో రాష్ట్రం మొత్తం 1,800 కిలోమీటర్ల మేర సీసీ రోడ్లు నిర్మిస్తే, తాము ఆరు నెలల్లోనే 3,750 కి.మీ. మేర సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లల్లో 268 మినీ గోకులాలు నిర్మిస్తే.. తాము 22,500 నిర్మించామని వెల్లడించారు. పీవీటీజీ ఇళ్ల కోసం గత జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో రూ.91 కోట్లు ఖర్చు చేస్తే, తాము ఆరు నెలల్లోనే రూ.750 కోట్లు ఖర్చు చేశామని వివరించారు

# బరి తెగించారు..!





సంక్రాంతి పండగ వేళ భారీ స్థాయిలో కోడి పందేలు నిర్వహించడానికి నిర్వాహకులు చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. అంపాపురం, రామవర ప్పాడులో హైటెక్ హంగులతో బరులు సిద్ధం చేశారు. వివిధ రకాల జూద క్రీడలతో ఇక్కడ కోట్ల రూపాయలు చేతులుమారనున్నాయి. ఇప్పటి వరకు ఉన్న బరులు కాకుండా కొత్తకొత్తగా బరులు వెలుస్తున్నాయి. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది పందెం రాయుళ్లదే పైచేయిగా కనిపిస్తోంది. కూటమి నేతల కనుసన్నల్లో అనుచరులు 'బరి'తెగిస్తున్నారు.

వివరాలు 4లో

## అందరి చూపు అంపాపురం వైపే!



విజయవాడ ప్రతినిధి పల్లె వెలుగు

- ఉమ్మడి జిల్లాలో కోడి పందేలకు భారీగా ఏర్పాట్లు
- రూ.3కోట్లు పలికిన అంపాపురం బరి
- రామవరప్పాడులో భారీ సెట్టింగ్‌లు
- తెలంగాణ సరిహద్దుల్లో కొత్తగా బరులు
- రాజకీయ బలం ఉన్న బరుల వైపు చూడని పోలీసులు

## తిరుచానూరులో పైప్ లైన్ ద్వారా ఇంటింటికీ గ్యాస్... ప్రారంభించిన సీఎం చంద్రబాబు

- తిరుపతి జిల్లా తిరుచానూరులో సీఎం చంద్రబాబు పర్యటన
- ఇంటింటికీ పైప్ లైన్ ద్వారా గ్యాస్ పథకం ప్రారంభం
- మొదట రాయలసీమ జిల్లాలకు విస్తరిస్తామని చంద్రబాబు వెల్లడి
- కాలుష్య రహిత సమాజం కోసం కృషి చేస్తున్నామని స్పష్టీకరణ




ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు తిరుపతి జిల్లా తిరుచానూరులో పర్యటించారు. తిరుచానూరులో ఇంటింటికీ పైప్ లైన్ ద్వారా నేచురల్ గ్యాస్ సరఫరాను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో, సీఎన్ జీ వాహనాలను కూడా ఆయన ప్రారంభించారు.

# మంత్రుల సమీక్షలో రచ్చ...

- కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో మంత్రుల సమీక్ష
- హాజరైన ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు
- ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతుండగా అడ్డుకున్న కౌశిక్ రెడ్డి
- కౌశిక్ రెడ్డిని బయటికి తీసుకెళ్లిన పోలీసులు

వివరాలు 2లో



# 'బరి'తెగించారు!

కోడి పందేల ముసుగులో ఆదాయాన్ని ఆర్జించే 'ఆట'లకు రంగం సిద్ధం చేశారు. సోమవారం నుంచి ఉమ్మడి జిల్లాలో కోడి పుంజులు కత్తులు కట్టుకుని గాల్లోకి ఎగరబోతున్నారు. ఈసారి భారీగా కోడిపందేల నిర్వహణకు ఏర్పాటు చేశారు. కోడిపందేలకు ఎలాంటి అనుమతులు లేవని, ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని పోలీసు అధికారులు కొద్దిరోజులుగా హెచ్చరికలు జారీ చేస్తున్నారు. వాటిని పట్టించుకున్న దాఖలాలు ఎక్కడా కనిపించడం లేదు. మామిడి తోటల్లో, ఆట స్థలాల్లో, ఖాళీ ప్రదేశాల్లో, రైతుల పొలాల్లో ఇలా ఎక్కడ చూసినా కోడిపందేల బరులను నిర్వాహకులు సిద్ధం చేస్తున్నారు. పలు తోటలు, పొలాల్లో వేసిన బరులను పోలీసులు ట్రాక్టర్లతో దున్నేస్తున్నారు. కొన్నిచోట్ల మాత్రం బరులను బహిరంగంగానే ఏర్పాటు చేస్తున్నారు. వాటి వెనుక కూటమి నేతల బలం ఉండడంతో అటు వైపుగా పోలీసులు చూడడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ఉమ్మడి క ృషా? జిల్లాలో అతిపెద్ద బరి అంటే అంపాపురం గుర్తుకొస్తోంది. ఇక్కడ నిర్వహించే బరుల్లో జరిగే కోడిపందేలకు ఎన్టీఆర్,క ృషా? జిల్లాలతో పాటు పక్కనే ఉన్న పశ్చిమ గోదావరి జిల్లా నుంచి వస్తుంటారు. ఒక్క అంపాపురం బరిలోనే మూడు రోజులపాటు కోట్లాది రూపాయలు చేతులు మారుతుంటాయి. ఈ బరిని రూ.3కోట్లకు ఒక పార్టీ నేతలు కొనుగోలు చేసినట్టు సమాచారం. ఈ మొత్తాన్ని రాబట్టుకునేందుకు ఇక్కడ కోడిపందేలతోపాటు పేకాట, గుండాట, కోత ముక్కాటలు నిర్వహించడానికి రంగం సిద్ధం చేశారు. దీనితో పాటు మద్యం విక్రయాలకు ప్రత్యేకంగా ఒక స్టాల్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు సమాచారం. వాస్తవానికి మద్యాన్ని షాపుల్లో తప్ప ఇతర ప్రదేశాల్లో విక్రయించడం నిషేధం. ఒకవేళ ఇలా విక్రయాలు చేస్తే అది బెల్టుషాపు కిందకు వస్తుంది. పొరుగు ప్రాంతానికి చెందిన వ్యక్తికి ఈ మద్యం స్టాల్‌ను కట్టబెట్టినట్టు విశ్వసనీయంగా తెలిసింది. దీనిపై స్థానికంగా దుమారం రేగుతోంది. ప్రభుత్వం కేటాయించిన షాపు ఇక్కడ ఉండగా బరుల్లో బెల్టు షాపును ఎలా ఏర్పాటు చేస్తారని సంబంధిత మద్యం వ్యాపారి గొడవ చేస్తున్నట్టు సమాచారం. ఇక్కడ బరులను క్యాసినో కింగ్ చీకోటి ప్రవీణ్ అనుచరులు నిర్వహిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది.

**వెలుస్తున్న కొత్త బరులు**

ఎన్టీఆర్ జిల్లాలో అంబాపురం, జక్కంపూడిలోని పాముల కాల్వ ప్రాంతాల్లో బరులను ఏర్పాటు చేయడానికి ఇద్దరు ప్రజాప్రతినిధుల అనుచరులు సిద్ధమయ్యారు. ఇప్పటికే ఇక్కడ ఫుడ్‌స్టాల్, జూదం నిర్వహించే బల్లలను విక్రయించేసినట్టు తెలిసింది. బిర్యానీ స్టాల్‌కు రోజుకు రూ.10వేలను నిర?యించారు. లోపల-బయట, గుండాట బల్లలను రూ.5లక్షలకు విక్రయించేసినట్టు సమాచారం. తెలంగాణకు సరిహద్దు గ్రామాలుగా ఉన్న గరికిపాడు, బూదవాడ, తొర్రగుంటపాలెం, తిరుమలగిరి, జగ్గయ్యపేటలో బరులను ఏర్పాటు చేశారు. ప్రతి సంక్రాంతికి తెలంగాణ నుంచి వేలాది మంది పందేలకు వస్తుంటారు. ఈసారి వారిని సరిహద్దుల్లో నిలుపుదల చేయడానికి గరికపాడు, బూదవాడ గ్రామాల్లో కొత్తగా బరులు ఏర్పాటు చేశారు. పెనుగంచిప్రోలు, కంచికచర్లలో హైటెక్ జూదం నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు ప్రచారం నడుస్తోంది. పెనుగంచిప్రోలులో ఫంక్షన్ హాళ్లు ఎక్కువగా ఉన్నాయి. వాటిల్లో సంక్రాంతి సంబరాల ముసుగులో ఈ హైటెక్ జూదం నడపటానికి ప్రయత్నాలు చేస్తున్నారు. రామవరప్పాడులో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నివాసం ఉండే ఖరీదైన గేటెడ్ కమ్యూనిటీకి చెంతనే ఒక ప్రజాప్రతినిధి అనుచరులు కోడిపందేల బరులు ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతాలకు పరిమితమైన బరులు విజయవాడ నగరంలో అడుగుపెడుతున్నాయి. పటమటలంకలో డీమార్ట్ వెనుక భోగి నుంచి కనుమ వరకు పందేలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు

# విశాఖలో గ్రావెల్ దొంగలు!

**గుర్రంపాలెంలోనూ అంతే...** పెందుర్తి మండలం గుర్రంపాలెం పారిశ్రామిక లేఅవుట్‌లో వ్యాపారులకు కేటాయించిన ప్లాట్ల ఫిల్లింగ్‌కు తొలుత ఏపీఐఐసీకి చెందిన కొండను తవ్వేశారు. ఆ తరువాత పక్కనే ఉన్న రెవెన్యూకు చెందిన కొండను తవ్వుతున్నారు. అక్రమంగా గ్రావెల్ తవ్విన ఏడు పారిశ్రామిక సంస్థలకు గనుల శాఖ విజిలెన్స్ అధికారులు నోటీసులు జారీచేశారు. అయినా మరికొందరు పారిశ్రామికవేత్తలు గ్రావెల్ తవ్వుతూనే ఉన్నారు. ఈ తవ్వకాలకు ఒకరిద్దరికి మాత్రమే పర్మిట్లున్నాయి. ఏపీఐఐసీకి చెందిన కొండను పరిరక్షించాల్సిన సంస్థ అధికారులు, సిబ్బంది ప్లాట్ల యజమానులతో కుమ్మక్కయ్యారనే ఆరోపణలున్నాయి. విచిత్రమేమిటంటే కొండలు తవ్వేసిన తరువాత హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. ఏపీఐఐసీ కేటాయించిన ప్లాట్ల ఫిల్లింగ్, సమీపంలో గుట్ట, రెవెన్యూకు చెందిన కొండలో అక్రమతవ్వకాలపై వాస్తవాలు వెలుగులోకి రావాలంటే గూగుల్ మ్యాపులు పరిశీలించాలనే వాదన వినిపిస్తోంది. దీంతో పాటు గ్రావెల్ తవ్వకాల వ్యవహారంలో ఏపీఐఐసీ అధికారుల నిర్వాకంపై విచారణ చేపట్టాలని గండిగుండం, గుర్రంపాలెం గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు

## తిరుచానూరులో పైప్ లైన్ ద్వారా ఇంటింటికీ గ్యాస్...

## ప్రారంభించిన సీఎం చంద్రబాబు

ఈ సందరరేగా చంద్రబాబు మాట్లాడుతూ, కాలుష్య రహిత సమాజం కోసం క ృషి చేస్తున్నామని తెలిపారు. ఇంధనం విషయంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని అన్నారు. స్వఛమైన పైప్ లైన్ ద్వారా ఇంటింటికీ గ్యాస్ అందిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే ఐదు రాష్ట్రాల్లో ఏజీ అండ్ పి ప్రథమ్-థింక్ గ్యాస్ సరఫరా అమల్లో ఉందని తెలిపారు. పైప్ లైన్ ద్వారా ఇంటింటికీ గ్యాస్ సరఫరాకు 2014-19 మధ్యే ప్రణాళికలు సిద్ధం చేసినట్టు చంద్రబాబు వెల్లడించారు. 99 లక్షల కుటుంబాలకు గ్యాస్ సరఫరా చేసేలా ప్రణాళికలు రూపొందించినట్టు వివరించారు. ఇంటింటికీ గ్యాస్ సరఫరా కోసం 5 కంపెనీలను సంప్రదించామని చెప్పారు. గ్యాస్ పైప్ లైన్ ను మొదట రాయలసీమ జిల్లాలకు విస్తరిస్తామని తెలిపారు. ఏపీకి పుష్కలంగా సహజ వనరులు ఉన్నాయని, ఏపీలో ఉత్పత్తి అయ్యే గ్యాస్ ను ఇతర రాష్ట్రాల్లో వాడుతున్నారని పేర్కొన్నారు. క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ దిశగా ప్రపంచం అడుగులు వేస్తోందని, ఏపీ త్వరలోనే గ్రీన్ ఎనర్జీ హబ్ గా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. గ్రీన్ ఎనర్జీతో అనేక ఉపయోగాలు ఉన్నాయని, భవిష్యత్ లో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తుల ఎగుమతి కూడా చేస్తామని చెప్పారు.

# మంత్రుల సమీక్షలో రచ్చ...

కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మంత్రుల సమీక్ష రసాభాస అయింది. మంత్రుల సమక్షంలోనే ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, సంజయ్ కొట్టుకోబోయారు. కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఇతర మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. అయితే, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతున్న సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అభ్యంతరం చెప్పారు. సంజయ్ గత ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున గెలిచి ఆ తర్వాత కాంగ్రెస్ లోకి వెళ్లారు. ఇదే అంశాన్ని కౌశిక్ రెడ్డి నేటి మంత్రుల సమీక్షలో ప్రస్తావించారు. నువ్వు ఏ పార్టీ తరఫున గెలిచావు? ఆ తర్వాత ఏ పార్టీలోకి వెళ్లావు?... అసలు నీ పార్టీ ఏది? అంటూ కౌశిక్ రెడ్డి... సంజయ్ పై మండిపడ్డారు. దాంతో, ఇద్దరు ఎమ్మెల్యేల మధ్య వాగ్వాదం నెలకొంది. ఇరువురు నేతలు పరుష పదజాలంతో దూషించుకున్నారు. ఒకరినొకరు నెట్టుకునే వరకు వెళ్లింది. దాంతో అక్కడున్న నేతలు కౌశిక్ రెడ్డిని నిలువరించారు. ఈ దశలో పోలీసులు రంగప్రవేశం చేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని సమీక్ష నుంచి బయటికి తీసుకెళ్లారు





# పండగ పిలుస్తోంది.. పోదాం పదండి!

**మూడు రోజులూ ఆటపాటలూ...**
**విందూ వినోదం**
**పశ్చిమగోదావరి జిల్లా**
**యలమంచిలిలో వేడుకలు**



రండి రండి రండీ... దయచేయండీ.. తమరి రాక మాకెంతో సంతోషం సుమండీ! అంటూ సంక్రాంతి సంబరాలకు అందరినీ ఆహ్వానిస్తోంది యలమంచిలి గ్రామం. పశ్చిమగోదావరి జిల్లాలోని యలమంచిలిలో సంక్రాంతి సంబరాల రేంజే వేరు. పండుగ మూడు రోజులూ ఎంజాయ్.. ఆడండి... పాడండి.. తినండి... అంతులేని ఆనందాన్ని పొందండి... అంటూ అందరికీ ఆహ్వానం పలుకుతోంది. నాలుగేళ్లుగా ఈ గ్రామంలో సంక్రాంతి సంబరాలను విన్నూత్న రీతిలో నిర్వహిస్తున్నారు. స్థానికులతోపాటే.. వారి బంధువులు, వేర్వేరు ప్రాంతాల్లో స్థిరపడినవారు, చుట్టుపక్కల గ్రామాలు.. ఇలా రాష్ట్ర నలుమూలల నుంచి ఎవరైనా ఆహ్వానితులే! ఇందుకు ఇక్కడి శ్రీమూలస్థానేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణం వేదిక కానుంది. రోజుకు సుమారు 15వేల మంది వస్తారనే అంచనాతో సర్వం సిద్ధం చేశారు. ఫొటోషూట్, సెల్ఫీలు తీసుకోవడానికి 27 రకాల పూలతో కూడిన వివిధ ఆక ృతులను సిద్ధం చేశారు. దూరప్రాంతాల నుంచి విచ్చేసే అతిథుల కోసం ఉదయాన్నే అల్పాహారం, మధ్యాహ్నం నాన్‌వెజ్ భోజనాలు, టీ, స్నాక్స్ సిద్ధం చేస్తున్నారు. సున్నుండలు, పూతరేకులు, పాకుండలు, కజ్జికాయలు, బెల్లం గవ్వలు తదితర 27 రకాల స్వీట్స్‌ను సిద్ధం చేశారు. సోమవారం ఉదయం భోగి మంట వేసి సంక్రాంతి సంబరాలను ప్రారంభిస్తారు. మూడు రోజులూ జబర్దస్త్ టీం కామెడీ స్కిట్లు, ఢీ ఫేం డాన్సర్ల ఆటపాటలు, సంగీతవిభావరులు, సాంస్క ృతిక కార్యక్రమాలు ఉంటాయి. మహిళలు, చిన్నారులు, యువత కోసం వేర్వేరు విభాగాల్లో వివిధ ఆటలపోటీలు నిర్వహిస్తారు. విజేతలకు 9 గోల్డ్, సిల్వర్ కాయిన్స్‌తోపాటూ మరెన్నో బహుమతులుగా అందజేస్తామని నిర్వాహకులు తాళ్లూరి శ్రీనివాస(బుజ్జి) తెలిపారు



# కాయ్.. రాజా కాయ్!

**కోడి పందేలకు బరులు సిద్ధం**
**పేకాట, గుండాటలు కూడా**
**కోస్తా పల్లెల్లో సంక్రాంతి కోలాహలం**
**పల్లెలు దాటి పట్టణాలకు పందేలు**
**విజయవాడ నగరానికి చేరిన సంస్కృతి**
**గెలిచిన వారికి భారీ కానుకలు కూడా**
**బుల్లెట్లు, జీపుల వంటి వాహనాలు**
**తెలంగాణ సహా పలు రాష్ట్రాల నుంచి**
**నోట్ల కట్టలతో పందెంరాయుళ్లు సై**

తెలుగు లోగిళ్లు సంక్రాంతి సొబగును సంతరించుకున్నాయి. సోమవారం భోగితో ప్రారంభమయ్యే మూడు రోజుల అతి పెద్ద పండుగ అందరినీ మురిపించనుంది. తెలుగు సంస్క ృతి సంప్రదాయాలకు పెట్టపీట వేస్తూ పల్లెల్లో సంక్రాంతి సంబరాలు మిన్నంటనున్నాయి. ఇదే సమయంలో సంక్రాంతి సంబరాల్లో భాగమైన కోడి పందేలు కూడా భారీ ఎత్తున జరగనున్నాయి. వీటితోపాటు గుండాట, లోన బయట, పేకాటలు కూడా పందెంరాయుళ్లను ఖుషీ చేయనున్నాయి. మందు-విందు-చిందు వంటి ప్రత్యేక ఏర్పాట్లతో కోస్తా సహా పలు జిల్లాల్లో కోడి పందేల బరులు ఈ దఫా భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. చిత్రం ఏంటంటే.. ఈ 'సంస్కృతి'లో తరతమ భేదాలు కానీ, రాజకీయ విభేదాలు కానీ లేకుండా అందరూ చేతులు కలపడమే!! ఉమ్మడి క ృషా?జిల్లాలోని అంపాపురం బరిని రూ.3 కోట్లకు ఓ పార్టీ నాయకులు కొనుగోలు చేశారు. ఈ మొత్తాన్ని రాబట్టుకునేందుకు ఇక్కడ కోడిపందేలతో పాటు పేకాట, గుండాట, కోత ముక్కాట, లోనబయట నిర్వహణకు రంగం సిద్ధం చేశారు. మద్యం విక్రయాలకు ప్రత్యేకంగా స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నట్టు సమాచారం. ఎన్టీఆర్ జిల్లాలోని అంబాపురం, జక్కంపూడిలోని పాములకాల్వ ప్రాంతాల్లో బరులను ఏర్పాటు చేయడానికి ఇద్దరు ప్రజాప్రతినిధుల అనుచరులు సిద్ధమయ్యారు. తెలంగాణకు సరిహద్దు గ్రామాలుగా ఉన్న గరికిపాడు, బూదవాడ, తొర్రగుంటపాలెం, తిరుమలగిరి, జగ్గయ్యపేటలో బరులు సిద్ధం చేశారు. పెనుగంచిప్రోలు, కంచికచర్లలో హైటెక్ జూదం నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. విజయవాడ నడిబొడ్డున ఉండే రామవరప్పాడులో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నివాసం ఉండే ఖరీదైన గేటెడ్ కమ్యూనిటీ చెంతనే ఓ ప్రజాప్రతినిధి అనుచరులు కోడిపందేల బరులు ఏర్పాటు చేశారు. విజయవాడలోని పటమటలంకలో భోగి నుంచి కనుమ వరకు పందేలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. సంక్రాంతి పండుగ వేళ బాపట్ల జిల్లాలో ఏర్పాటు చేసిన బరుల్లో కోళ్ల కాళ్లు దువ్వుతున్నాయి. మరోవైపు గుట్టుచప్పుడు కాకుండా పేకాట నిర్వహిస్తున్నారు. కోడి పందేలు ఒక రోజు ముందే అంటే ఆదివారమే ప్రారంభమయ్యాయి. ఇక, పేకాట మాత్రం గడచిన రెండు రోజుల నుంచి రేపల్లె, వేమూరు, బాపట్ల నియోజకవర్గాల పరిధిలో జోరుగా సాగుతోంది. రేపల్లె శివారులోని ఉప్పూడి పరిధిలో రాత్రి 7 గంటల నుంచి మొదలై తెల్లవారే వరకు పేకాట కొనసాగుతోంది. తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన పందెం రాయుళ్లు బాపట్లలో తిష్ట వేశారు. రెండు రోజుల క్రితమే తీర ప్రాంత గ్రామాలకు వచ్చిన వాళ్లు కొంతమంది గుంటూరులోని లాడ్జిల్లో, మరికొంత మంది రేపల్లెలో బస చేశారు. ఒక్కో ఆటకు 5 లక్షల నుంచి పది లక్షల వరకు చేతులు మారుతున్నట్లు తెలుస్తోంది. పశ్చిమగోదావరిలో సంక్రాంతి జోష్ అంబరాన్ని తాకుతోంది. ఎన్నడూ లేనివిధంగా ఈసారి పల్లెలకు కుటుంబ సమేతంగా ఇతర ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు విచ్చేశారు. సంక్రాంతి అంటే పశ్చిమలో సంప్రదాయ కోడి పందేలకు నెలవు. నేతలతో సహా సామాన్య ప్రజల వరకు పందేల కోసం తహతహలాడుతుంటారు. భీమవరం మండలం డేగానగర్, పెదఅమిరం, సీసలి గ్రామాల్లో పెద్ద బరులు ఏర్పాటు చేశారు. బుల్లితెర నటులు పశ్చిమబాట పడుతున్నారు. ఒక్క పశ్చిమగోదావరి జిల్లాలోనే దా దాపు 300కి పైగా బ రులు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలోని అన్ని హొటళ్లు తమిళనాడు, కరా?టక, తెలంగాణ, రాయలసీమ వాసులతో నిండిపోయాయి. వసతుల కోసం ఎన్నడూ లేని డి మాండ్ ఏర్పడింది.

ఒకవైపు పందెం రాయుళ్లు కోడిపందేలు, పేకాట, గుండాట వంటి వాటిలో బిజీగా ఉంటే.. పోలీసులు మాత్రం హెచ్చరికలు చేస్తున్నారు. కోడి పందేలు, పేకాట, గుండాటలు జరిపితే చర్యలు తప్పవని అన్ని జిల్లాల అధికారులు చెబుతున్నారు. కానీ, పందెం రాయుళ్లు ఈ హెచ్చరికలను తేలికగా తీసుకోవడం గమనార్హం. కోడి పందేల బరుల వద్ద ఎన్‌ఫీల్డ్ వాహనాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. బాపట్ల జిల్లా కొల్లూరు, జంపని కోడి పందాల బరుల వద్ద నిర్వాహకులు ప్రతిపాదించిన పందేలు నెగ్గిన వారికి ఎన్‌ఫీల్డ్ ద్విచక్ర వాహనాలు బహుమతులుగా ఇవ్వనున్నారు. గత ఏడాది కొల్లూరు మండలం పెసర్లంక వద్ద ఏర్పాటు చేసిన కోడి పందాల బరిలో రెండు ఎన్‌ఫీల్డ్ వాహనాలను నిర్వాహకులు.. ఒక్కొక్క కోడి పుంజు ఐదు పందాలు గెలిచిన వారికి బహుమతిగా అందజేశారు

# మినీ గోకులాలతో రైతులకు ఆర్థిక భరోసా: రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి





## ముసునూరు మండలం సూరేపల్లిలో నిర్మించిన మినీ గోకులం షెడ్ ప్రారంభోత్సవం

### రాష్ట్ర వ్యాప్తంగా 12,500 గోకులాలు

ఏలూరు చీఫ్ బ్యూరో,జనవరి 12 పల్లె వెలుగు
పాడి రైతులకు ఎంతో అవసరమయ్యే గోకులాలను గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కేవలం 268 నిర్మిస్తే కూటమి ప్రభుత్వం కేవలం ఆరు నెలల కాలంలోనే 12,500 నిర్మించిందని,ఇది కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని రాష్ట్ర గ ృహ నిర్మాణ శాఖ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. ఆదివారం నూజివీడు నియోజకవర్గం ముసునూరు మండలం సురేపల్లి గ్రామంలో నిర్మించిన గోకులం ను రాష్ట్ర గ ృహ నిర్మాణం,సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పశు సంపదను రక్షించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ 90 శాతం సబ్సిడీ అందిస్తుందన్నారు.జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఈ మినీ గోకులం షెడ్లను నిర్మించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా నేడు మినీ గోకులం షెడ్లను ప్రారంభించామని తెలిపారు. మినీ గోకులాలతో రైతులకు ఆర్థిక బాసట, ఉపాధి లభిస్తుందని అన్నారు. ఈ పథకంలో రైతులు 10% ఏర్పాటు చేసుకుంటే, ప్రభుత్వం 90% సబ్సిడీ అందిస్తోందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని రాష్ట్ర మంత్రి పార్థసారథి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో గుంతలు పూడ్చే పనులు కూడా నిర్వహించలేని పరిస్థితి ఉండేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గత ఏడాది పల్లెల్లో రహదారుల నిర్మాణం చేపట్టిందన్నారు. కార్యక్రమంలో పలువురు రైతులు,అధికారులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లేవండి మేల్కొనండి గమ్యం చేరే వరకు విశ్రమించకండి

## -బాల అకాడమీ లో సందేశాత్మకంగా సాగిన వివేకానంద జయంతి వారోత్సవాలు

నంద్యాల ప్రతినిధి. జనవరి 12 . పల్లె వెలుగు ):బాల అకాడమీ విద్యా సంస్థలో “ వివేకానంద జయంతి వారోత్సవాలను ఘనంగా నిర్వహించిన వివేకానంద అధ్యయన కేంద్రం

తన సందేశంతో ప్రపంచాన్నే జాగ ృత పరచిన మహనీయుడు వివేకానందుడు ఆయన 162 వ జయంతి సందరరేగా జాతీయ యువజన దినోత్సవం అత్యంత సందేశాత్మకంగా స్ఫూర్తి ధాయకంగా నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమంలో బాల అకాడమీ కరస్పాండెంట్ రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలత మరియు ముఖ్య అతిధులుగా ప్రముఖ సర్జన్ డాక్టర్. మహేశ్వర రెడ్డి , గెలివి. శ్రీకాంత్ , ఆర్. ఎస్. ఎస్. రామ్ ప్రసాద్ , వెంకటేశ్వర్లు, పడకండ్ల. సుబ్రమణ్యం , దండె దస్తగిరి , కొప్పుల. ప్రసాద్ , పి. ప్రశాంత్ , రామక ృష? పాల్గొని వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు.ఈ సందరరేగా డాక్టర్. మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వివేకానందుడి జీవిత విశేషాలను తెలుపుతూ చికాగో పర్యటనలో వివేకానందుడి ప్రసంగం ప్రపంచాదేశాలని ఎలా ఆకర్శించిందో వివరించారు.వివేకానందుడి జీవితం అందరికి ఆదర్శం అని ఆయన జీవితంలో జరిగిన సంఘటనలు ద్వారా విద్యార్థులకు స్పూర్తిని కలుగజేసారు.గెలివి.శ్రీకాంత్ మాట్లాడుతూ అలోచన ఆచరణగా కొనసాగితే విజయం సాధించవచ్చని, మనం చెప్పే మాటలు, పనులు అమలో పెట్టాలని విద్యార్థులకు సందేశం ఇచ్చారు.రామ్ ప్రసాద్ మాట్లాడుతూ వివేకానందుడి జీవితం మనందరికీ స్ఫూర్తి దాయకమని, దేశ ప్రగతిలో భాగంగా ప్రతి విద్యార్థి తన వంతు బాధ్యతగా ఏదో ఒక మంచి పని చేయాలని అందుకు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ప్లాస్టిక్ వాడకాన్ని తొలగించాలని విద్యార్థులకు తెలియజేసారు. ఈ సందరరేలో ప్రిన్సిపల్ మేడమ్ మాధవీలత మాట్లాడుతూ అత్యంత విలువైన, ప్రభావంతమైన ఆర్థిక వ్యవస్థ కల్గిన దేశంగా భారతదేశం ప్రపంచంలోనే మూడవ స్థానంలో నిలిచిందనిబీ కర్తవ్య నిర్వహణలో విద్యార్థులు యందు నిలవాలని సందేశం ఇచ్చారు విద్యార్థులకు వివేకానందుని జీవిత చరిత్ర పుస్తకాలను అందించారు.

# యువతకు స్ఫూర్తి ప్రదాత వివేకానందుడు





## -వివేకానంద ఆశయ సాధన దిశగా యువత కృషి చేయాలి

## -నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్

నంద్యాల ప్రతినిధి. జనవరి 12 పల్లె వెలుగు ):భారతీయ సంస్కృతిని, హైందవ ధర్మ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన స్వామి వివేకానంద నేటి యువతకు సూర్తిదాయకుడని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. నంద్యాల స్థానిక కల్పనా సెంటర్ నందు గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలదండ వేసి 162 వ జయంతి ఘనంగా నిర్వహించారు .ఈ సందరరేగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ యువతే నవసమాజ నిర్మాతలని, దేశ భవిష్యత్తు యువత పైన ఆధారపడి ఉన్నాయని , దేశ భవిష్యత్తు యువత ఆలోచనలు, నడవడికతో ముడిపడి ఉన్నాయన్నారు . అవినీతి రహిత సమాజ స్థాపన యువత చేతుల్లోనే ఉందని ప్రపంచ చరిత్రలో అత్యంత గొప్ప సాధువు తత్వవేత్త స్వామి వివేకనందని కొనియాడారు‘ 1893లో అమెరికా దేశం చికాగోలోని ప్రపంచ మత పెద్దల సదస్సులో ఆయన ప్రసంగం ద్వారా ప్రపంచమే ఆశ్చర్యపోయేలా చారిత్రాత్మక సందేశం ఇచ్చారన్నారు. స్వామి వివేకానంద గొప్ప మానవతావాదిగా హైందవ ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేసే మహెూన్నత వ్యక్తిగా ఆయన కొనియాడారు. స్వామి వివేకానందుని బోధనలు నైతిక విలువలను పెంచి మనోబలాన్ని, బుద్ధిని వికసింపజేసి స్వ శక్తిపై నమ్మకం పెంచే విద్య దేశానికి ఎంతో అవసృకమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వివేకనందున ఆలోచనలు బోధనలు దేశవ్యాప్తంగా విస్త ృత స్థాయిలో తీసుకు వెళ్తున్నారని భారతదేశం వివేకానందుని బోధనలను యువత ముందు తీసుకెళ్లడంలో శతశాతం విజయవంతం అవుతున్నారని అన్నారు. స్వామి వివేకానందుని బోధనలు చదివితే ఆత్మవిశ్వాసం, ఆత్మ గౌరవం పెంపొందుతుందన్నారు . యువత చిన్న చిన్న సమస్యలకి మానసికంగా క ృంగిపోయి ఆత్మహత్యల బారిన పడుతున్నారని, వారిని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వాకా శివశంకర్ యాదవ్ , మంజుల సుబ్బరాయుడు , గుద్దేటి వెంకటేశ్వర్లు , జెపి , బ్యాంకు తిమ్మయ్య , మారుతి ప్రసాద్ , సంపంగి రామక ృష? , సంపంగి జయక ృష? , మంజుల సుధాకర్ , వాసు , తదితరులు పాల్గొన్నారు






# ప్రజలకు మంత్రాలయం ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు అధికారి వారి సంక్రాంతి శుభాకాంక్షలు

## సంక్రాంతి పండగ సందర్భంగా మంత్రాలయం మండల పరిధిలోని ప్రజలు



రాబోవు సంక్రాంతి పండగ ప్రజలందరూ సంతోషకర వాతావరణంలో జరుపుకోవాలని మంత్రాలయం పోలీసులు కోరుకుంటూ, సంక్రాంతి పండగ సందరరేగా ప్రజలందరికి పలు సూచనలు చేయటమైనది.?? పండగ పేరుతో కోడిపందెలు, పేకాట మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోనబడును. సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు ఎవ్వరు పాల్పడరాదు. గతంలో సంక్రాంతి పండుగ సమయంలో కోడి పందేలు, జుదాలకు పాల్పడిన వారిపై గట్టి నిఘా పెట్టడమైనది. కోడి పందేలు, జుదాలు, పేకాట వంటి వాటిని ఆడిన, ఆడించిన వారిపై కేసులు నమోదైన యెడల, అట్టివారికి ఉద్యోగ అవకాశాలు మరియు ఇతర దేశాలకు వెళ్ళుటకు పాస్ పోర్ట్ వంటివి మంజూరు చేయుటకు వీలుకాదు. పల్లెలో అక్రమముగా మద్యం అమ్మడము, బెల్టు షాపులు నిర్వహించడం, నాటు సార తయారు చేయటము మరియు అమ్మటం చేసే వారిపై గట్టి నిఘా ఉంచటమైనది. ఎవరైనా ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే వారిపై షీట్లు తెరువబడును, మరియు పీ. డీ ఆక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోనబడును. పల్లెలో పండుగ సమయలో, ప్రశాంత వాతావరణణి భంగం కలింగించి, ఘర్షణలకు పాల్పడితే వారిపై రౌడీ షీట్లు తెరువబడును. పండుగ సమయలో వేరే ఊర్లకు పోవు వారు, వారికీ సంబందించిన విలువైన వస్తువులు, నగలు, డబ్బును సురక్షితంగా ఉంచుకొనే ఏర్పాట్లు చేసుకోవాలి. వేరే ఊర్లకు పోవు వారు వారి దగ్గరలో ఉన్న పోలీసు స్టేషన్ లో వివరలు అందిచవలసినదిగా కోరుతున్నాము. అటువంటి ఇళ్ళ పై, రాత్రి గస్తి తిరిగే పోలీసు వారు ఎలాంటి దొంగతనాలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచుతారు సొంత వాహనాలో వేరే ఊర్లకు ప్రయనిచేవారు, తగిన జాగ్రత్తలు తీసుకొని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా సురక్షితంగా ప్రయాణం చేయాలని కోరుకుంటున్నాము.

## మాజీ సైనికుడు దౌలత్ ఖాన్ మృతికి కారణాలపై సమగ్ర విచారణ జరిపించాలి

### -బాధ్యులైన వారిపై కఠిన చర్యలు చేపట్టాలి



నంద్యాల ప్రతినిధి. జనవరి 12 పల్లె వెలుగు
నంద్యాల పట్టణానికి మాజీ సైనికుడు దౌలత్ ఖాన్ మ ృతి పట్ల సమగ్ర విచారణ జరిపించి అందుకు బాధ్యులైన మున్సిపల్ అధికారులను కఠిన చర్యలు చేపట్టాలని ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ బాబా ఫక్రుద్దీన్. ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.నంద్యాల పట్టణంలో మున్సిపల్ కమిషనర్ వచ్చినప్పుడు నుండి అవినీతికి అంతులేకుండా పోయిందని గతంలో కొంతమందిని మున్సిపల్ సిబ్బందిని సస్పెండ్ చేసిన మార్పు రాకపోవడం విచారకరమని మా నంద్యాల చెందిన మాజీ సైనికుడు దౌలత్ ఖాన్ తన సంబంధించిన ఇంటి కి పన్ను వేయాలని కొద్ది నెలలుగా మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరిగినా గాని మున్సిపల్ అధికారులకు కనికరం లేక నిర్లక్ష్యంగా వ్యవహరించి అవమాన పరచడంతో మనస్థాపనతో గుండె ఆగి చనిపోవడం బాధాకరమని ఆయన మ ృతికి ఇన్సాఫ్ కమిటీ సంతాపం వ్యక్తం చేస్తూ ఇందుకు బాధ్యులైన మున్సిపల్ సిబ్బందిని కమిషన్ సస్పెండ్ చేయాలని మున్సిపల్ అధికారులపై దాడులు చేయడం సమంజసం కాకపోయినా ఒంగోలుకు చెందిన వ్యాపారి మున్సిపల్ కమిషనర్ పై దాడి చేయడం అంటే ఇతని ప్రవర్తన పై అతనికి ఎంత విసిగి చెందారో ఇప్పుడు దౌలత్ ఖాన్ మ ృతి అందుకు నిదర్శనమని వెంటనే జిల్లా ఉన్నతాధికారులు కలెక్టర్ దౌలత్ ఖాన్ మ ృతి పట్ల సమగ్ర విచారణఅందుకు బాధ్యులైన వారిపై కఠించాలని చేపట్టాలని లేనిపక్షంలో.ఇన్సాఫ్ ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించ వస్తుందని పై నాయకులు హెచ్చరించారు.

## మైనేని వెంకటరత్నం సేవలు చిరస్మరణీయం...




వెలుగోడు జనవరి 12 పల్లె వెలుగు మైనేని ఉపాధ్యాయ పత్రిక సంపాదకుడిగా మైనేని వెంకటరత్నం వైద్య రంగానికి అందించిన సేవలు చిరస్మరణీయమని యూటీఎఫ్ నాయకులు శ్రీనివాసులు, రఫీ, జాకీర్ హుస్సేన్, రవి, నాగస్వామి నాయక్, పేర్కొన్నారు ఈ మేరకు ఆదివారం వెలుగోడు పట్టణంలోని ఆ సంఘం కార్యాలయం నందు మైనేని వెంకట్రావు వర్ధంతి సందరరేగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం ఉపాధ్యాయ రంగానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు

## కెనడా ప్రధాని రేసు నుంచి తప్పుకున్న భారత సంతతి మహిళ అనిత

కెనడా రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ప్రధాని పదవి రేసు నుంచి తప్పుకుంటున్నట్టు భారత సంతతి మహిళా నేత, ప్రస్తుత రవాణా శాఖ మంత్రి అనిత ఇందిరా ఆనంద్ ప్రకటించారు. ఇటీవల ప్రధాని పదవి నుంచి తప్పుకుంటున్నట్టు జస్టిన్ ట్రూడో ప్రకటించిన సంగతి తెలిసిందే. దాంతో తదుపరి ప్రధాని రేసులో అనిత కూడా ఉన్నారు. పీఎం రేసులో తుది ఐదు మంది నేతల్లో ఆమె ఒకరు. ఇప్పుడు అనూహ్య రీతిలో ఆమె రేసు నుంచి వైదొలగడం చర్చనీయాంశంగా మారింది. అంతేకాదు, మళ్లీ ఎంపీగా పోటీ చేయనని సంచలన ప్రకటన చేశారు. భవిష్యత్తులో విద్యారంగంలో సేవలు అందించాలని కోరుకుంటున్నానని అనిత తెలిపారు. తదుపరి ఎన్నికలు జరిగే వరకు పదవీ బాధ్యతల్లో కొనసాగుతానని వెల్లడించారు.

# కోడిపందాలు, పేకాట మరియు ఇతర జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు.

### సర్కిల్ ఇన్స్పెక్టర్ వంశీధర్.

**పల్లె వెలుగు** రుద్రవరం. సిరివెళ్ల సర్కిల్ పరిధిలోని రుద్రవరం , సిరివెళ్ల మండలాల లో సంక్రాంతి పండగను పురస్కరించుకొని, గ్రామాలు, గ్రామ శివార్లు మరియు ఇతర ప్రాంతాలలో కోడి పందాలు, పేకాట వంటి జూదాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని, ఎవరైన ఈ క్రియాకలాపాలకు పాల్పడిన, ప్రోత్సహించినా లేదా సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు తోడ్పడిన, వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వంశీధర్ స్పష్టం చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ

సంక్రాంతి పండగ సాంప్రదాయాలకు ప్రతీక. దాన్ని కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో, సాంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ జరుపుకోవాలి. కానీ కోడి పందేలు, జూదాలు వంటి కార్యక్రమాలు మన సంస్క ృతి, సమాజాన్ని దెబ్బతీయడం మాత్రమే కాదు, ఎన్నో కుటుంబాల జీవితాలను నాశనం చేస్తాయి. మన యువత ఈ అసాంఘిక చర్యలకు దూరంగా ఉండాలి" అని పేర్కొన్నారు.

జూదాలు యువతను ఒడిదుడుకులకు గురిచేస్తాయి. కొందరు యువకులు జూదాలకు బానిసలై కోర్టు కేసుల్లో ఇరుక్కొని తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. ఉద్యోగాల కోసం, పాస్పోర్టు కోసం దరఖాస్తు చేసే సమయంలో కేసులు అడ్డంకిగా మారతాయి. అలాంటి పరిస్థితుల్లో యువత జీవితాలు అధోగతికి వెళ్లే ప్రమాదం ఉంది" అని తెలిపారు.

ఇటువంటి అసాంఘిక చర్యలను పూర్తిగా నివారించేందుకు పోలీసులు జిల్లా వ్యాప్తంగా గట్టి చర్యలు చేపడుతున్నారని, ఎక్కడైన కోడి పందేలు, జూదం, ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100, లేదా డయల్ 112 కు సమాచారం ఇవ్వవచ్చని, లేదా రుద్రవరం పోలీసు స్టేషన్ %ూ×% సెల్ నెంబర్ 9121101171, సిరివెళ్ల పోలీస్ స్టేషన్ %ూ×% సెల్ నెంబర్ 9121101170 కు గానీ, సిరివెళ్ల సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ సెల్ నెంబర్ 9121101169 కు



గానీ ఫోన్ ద్వారా గానీ వాట్సాప్ ద్వారా గాని సమాచారాన్ని పంపించవచ్చని తెలిపారు.

సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుంది. మీ సహకారం మాత్రమే శాంతియుతమైన సమాజ నిర్మాణానికి పునాది అన్నారు.

# రోజువారీ వేతన కూలీలకు ఆదివారం సెలవు వర్తించదా...?

### వి రఘురామమూర్తి. ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షుడు.





**నందికొట్కూర్ జనవరి 12 పల్లె వెలుగు** మున్సిపల్ కార్యాలయంలో ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న రోజువారీ వేతన కూలీలచే ఆదివారం రోజు కూడా పనిచేయించడం దారుణమని,మున్సిపాలిటీలో లో అన్ని విభాగాలలో పని చేస్తున్న కాంట్రాక్ట్,రెగ్యులర్ ఉద్యోగులకు ఆదివారం సెలవు వర్తించి నపుడు ఇంజనీరింగ్ విభాగంలో పని చేసే కార్మికులకు వర్తించక పోవడం సబబేనా అని ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షుడు వి.రఘురామ్ మూర్తి అన్నారు.ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో ఇంజనీరింగ్ వర్కర్ లతో పని చేయించడం పట్ల ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు రఘురామమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు దళిత కార్మికులు పట్ల అమానుషంగా ప్రవర్తిస్తూ సెలవు రోజైన ఆదివారం రోజు కూడా పనిచేయించడం తగదన్నారు.మిగిలిన కార్మికులకు ఇస్తున్న విధంగానే ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న రోజువారీ వేతన కూలీలకు ఆదివారం రోజు తో పాటు పండగ రోజుల్లో సెలవు ను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా సమాన పనికి సమాన వేతనం అందచేయాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

# అంతర్రాష్ట్రస్థాయి పాలబండ పోటీలు

**కొత్తపల్లి: జనవరి 12 పల్లె వెలుగు** మండల కేంద్రంలో వెలసిన శ్రీ పార్వతీ సమేత తాండవ మల్లేశ్వరస్వామి తిరుణాల సందరరేగా అంతర్ రాష్ట్ర స్థాయి పాలబండ (6,6 పండ్లలోపు) పోటీలను ఈనెల 14 వతేదీన నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు క్యాతం శ్రీనివాసులు యాదవ్, పి.లింగారెడ్డి, బి.నారాయణరెడ్డి, యం.శివలింగారెడ్డి, నగిరి వెంకటరమణలు ఆదివారం తెలిపారు. ఈ బండలాగుడు పోటీలలో పండ్లవరస 6, 6పండ్లలోపు వృషభాలు మాత్రమే పాల్గొనాలని తెలిపారు. ఇందులో పాల్గొన దల్చిన వృషబాల యజమానులు 14 వతేది ఉదయం 7:30లోపు రూ.500 ప్రవేశ రుసుము చెల్లించి.." పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. మొదటి బహుమతి దాత కొత్తపల్లి ట్రాక్టర్స్ రైతు సోదరులు రూ.30వేలు. రెండవ బహుమతి దాత సంగయ్య రూ.20వేలు, మూడవ బహుమతి జియమ్ ఆగ్రో ఏజెన్సీ, స్వరాజ్ ట్రాక్టర్ షోరూమ్, కొండారెడ్డి రూ.15వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. వీటితో పాటు నాల్గవ బహుమతి దాత గుణంపల్లి వాసుదేవరెడ్డి, పురుషోత్తం రెడ్డిలు రూ.10వేలు, ఐదవ బహుమతి పాలెం రామలింగారెడ్డి (రైస్మిల్) రూ.8వేలు, ఆరవ బహుమతి సోముల గంగాధర్ రెడ్డి, పుష్కర ఏజెన్సీ రూ.5వేలు. ఏడవ బహుమతి గ్రామ కమిటీ కొత్తపల్లి రూ.3వేలు, ఎనిమిదవ బహుమతి గ్రామకమిటీ కొత్తపల్లి రూ.2వేలు ఇవ్వనన్నారని పేర్కొన్నారు. పూర్తి వివరాలకోసం7093873824, 8247224985, 6301955137 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### శ్రీ శంకరనంద స్వామి





**ఆళ్లగడ్డ జనవరి 12, పల్లె వెలుగు** పచ్చని చెట్లు... ప్రగతికి సోపానాలని శ్రీ శంకరానంద ఆశ్రమాధిపతి అభినవొద్దండ శంకరానంద స్వామి తెలిపారు. ఆళ్లగడ్డ పట్టణంలోని కోర్టు సమీపంలో వ ృక్ష యజ్ఞం సేవా సమితి వ్యవస్థాపకురాలు లావణ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కల నర్సరీని ఆదివారం శ్రీ శంకరానంద స్వామి వారు ప్రారంభించారు. ఈ సందరరేగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాలుష్యరహితమైన సమాజాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు స్వఛరేదంగా ముందుకు వచ్చి విరివిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని కోరారు. ఆళ్లగడ్డ పట్టణంలో వ ృక్షయజ్ఞం సేవా సమితిని స్థాపించి మొక్కల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్న వ్యవస్థాపకురాలు లావణ్యను స్వామి అభినందించారు. వ ృక్షయజ్ఞం సేవా సమితి ప్రధాన కార్యదర్శి అమీర్ భాష, అధ్యక్షురాలు లావణ్యలు మాట్లాడుతూ ఆళ్లగడ్డను హరితగడ్డగా మార్చాలని మొక్కలు నాటడం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని వివరించారు. ఒక చెట్టులో వేర్ల నుండి పండ్లు, పూలు, కాయలు, చివరకు కలప లాంటి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ గౌరవాధ్యక్షులు ప్రముఖ న్యాయవాది నీలకంటేశ్వరం, విశ్రాంత జిల్లా జడ్జి కాశీభట్ల శివప్రసాద్, అమడాల గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకుడు నాగ ప్రసాద్ , కుక్షయజ్ఞం సొసైటీ సభ్యులు హరిప్రియ, ఎల్ టి చంద్రమౌళి, వెంకటసుబ్బయ్య, బండారు శ్రీరాములు, హెచ్ఎం రమేష్ బాబు, రామకృష?, వై. సీతారామరెడ్డి, యదుకుమార్, హరిప్రియ, ఝాన్సీ,దివ్య తదితరులు పాల్గొన్నారు.

# వీధి వీధినా సంక్రాంతి వెలుగులు

### కోటపాడు లో 13 ఎల్ ఈ డి లైట్లు ఏర్పాటు.

**శిరివెళ్ల :- పల్లె వెలుగు** మండల పరిధిలోని కోటపాడు గ్రామపంచాయతీలో వీధి వీధినా సంక్రాంతి పండుగ సందరరేగా వెలుగులు విరజిమ్ముతున్నట్లు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు గ్రామపంచాయతీ సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప వైసీపీ సీనియర్ నేత వంకదార పెద్ద సుబ్బ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం ప్రధాన కూడళ్లలోని విద్యుత్ స్తంభాలకు సుమారు 13 కు పైగా ఎల్ఈడి విద్యుత్ బల్బులు మరమ్మతులకు గురికాగా వాటి స్థానంలో నూతన బల్బులు ఏర్పాటు చేసి సంక్రాంతి శుభ సందరరేగా ప్రతి వీధిలో ఎల్ఈడి వెలుగులు విరజి మేళ చర్యలు తీసుకున్నారని గ్రామ ప్రజలు పేర్కొన్నారు. యువకులు ఉత్సాహవంతులు అయినటువంటి గ్రామపంచాయతీ సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప. గారు వంకదార సుబ్బా సత్యనారాయణ గ్రామ అభివృద్ధి గ్రామ ప్రజల శ్రేయస్సు మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా క ృషి చేస్తున్నారని గ్రామస్తులు కొనియాడారు. సంక్రాంతి పండుగ శుభ సందరరేగా సర్పంచ్ గారికి మరియు కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామంలోని ప్రతి వీధిలో చివరి గడప వరకు గ్రామపంచాయతీ పరిధిలోని వీధిలైట్ల ద్వారా వెలుగులు విరజిమ్మేలా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటూ గ్రామ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప మరియు. గ్రామ పంచాయతీ సెక్రెటరీ మనోహర్. మరియు వంకదార పెద్ద సుబ్బ సత్యనారాయణ గారు క ృషి చేస్తున్నారని తెలియజేశారు.



# మైనేని వెంకటరత్నం సేవలు మరువలేని.

### ఎస్ ముర్తుజవాలి యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి.



**నందికొట్కూర్ జనవరి 12 పల్లె వెలుగు** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పత్రిక వ్యవస్థాపకులు మైనేని వెంకటరత్నం వర్ధంతి సందరరేగా నందికొట్కూరు యుటిఎఫ్ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక ఎంఆర్సి ప్రాంగణంలో ఆదివారం మైనేని వెంకటరత్నం కు యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ముర్తు జవాలి ఆధ్వర్యంలో ఘనంగా నివాళి అర్పించారు . ఈ సందరరేగా యుటిఎఫ్ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు తిరుమల్ మాట్లాడుతూ ఐక్య ఉపాధ్యాయ పత్రిక ప్రారంభకులుగా మైనేని వెంకటరత్నం చూపిన చొరవ మరువలేనిది అన్నారు. యుటిఎఫ్ తో పాటు పలు ప్రజా సంఘాలలో ఆయన పని చేశారన్నారు . 1990 జనవరి 12న ప్రయాణ మార్గంలో మరణించారని,ఉద్యమ కార్యచరణ కార్యక్రమంలో నే ఆయన తుది శ్వాస విడిచి న గొప్ప మహోన్నత వ్యక్తి మైనేని వెంకటరత్నం అని కొనియాడారు . వారి ఆశయ సాధనలో ప్రతి ఒక్క ఉపాధ్యాయులు సేవాద ృక్పథంతో కష్టపడి పనిచే చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, జగదీష్, వేణుగో పాల్ , వెంకటేశ్వర్లు, తిరుమలయ్య, గంగన్న తదితరులు పాల్గొన్నారు

# సత్ ప్రవర్తన కలిగి సమాజంలో మంచి పౌరులుగా జీవనం సాగించాలి

### -నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని కౌన్సెలింగ్



**నంద్యాల క్రైమ్. జనవరి 12 . పల్లె వెలుగు** :నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లాలో నేర నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవ ృత్తికి స్వస్తి చెప్పి మంచి పౌరులుగా జీవించాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వ ృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.



# మరబోట్లు తిప్పితే సీజ్ చేస్తాం

**కొత్తపల్లి: జనవరి 12 పల్లె వెలుగు** తెలంగాణ రాష్ట్రం కొల్లాపూర్ మండలం సింగోటం జాతర సందరరేగా 'ఆంధ్ర రాష్ట్రం వైపునుంచి క ృషా?నదిలో మరబోట్లు తిప్పితే సీజ్ చేస్తామని తహసీల్దార్ ఉమారాణి, ఎస్ఐ ఎం.కేశవలు అన్నారు. ఆదివారం స్థానిక పోలీసు స్టేషన్ నందు విలేకర్లతో మాట్లాడారు. ఈనెల 14 తేదినుంచి 20 వ తేదీవరకు తెలంగాణ రాష్ట్రంలోని సింగోటం లక్ష్మీనరసింహా స్వామి తిరుణాల జరుగుతుందన్నారు. ఈ తిరుణాలకు రాయలసీమ, ఆంధ్రప్రాంతాల నుంచి సంగమేశ్వరం వద్ద క ృషా?నదిలో మరబోట్లపై అధిక సంఖ్యలో భక్తులు, సందర్శకులు వెలతారన్నారు. అందుకోసం నిర్వహకులు బోట్లపై ప్రజలను రవాణ చేస్తే అటువంటి వారిపై కఠినచర్యలతోపాటు మరబోట్లు సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి. ఆదేశాల మేరకు ఎటువంటి మరబోటు క ృషా?నదిలో తిప్పకూడదన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి మరబోట్లు తిప్పితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని చెప్పారు. ఈ తిరుణాల సందరరేగా మరబోట్లు తిరగకుండా ఉంటేందుకు సిద్ధేశ్వరం, సంగమేశ్వరం వద్ద పోలీసు, రెవెన్యూ సిబ్బందితో చీకోపోస్టులు, బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.ఆదేవిధంగా సంక్రాంతి పర్వదినం పురస్వరించుకొని గ్రామాలలో చట్టవ్యతిరేక చర్యలైన పేకాట, కోడిపందెలను, పిచ్చలాటలను, డితే నిర్వహించే డాన్స్ ప్రోగ్రాంలు, రేలారే రేలా ప్రోగ్రాంలు, ఆర్కేష్టలను గాని నిర్వహించకూడదని చెప్పారు. ఇలా నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గోరంట్ల లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి సవిత







## మాజీ సియం వైయస్ జగన్ పై మంత్రి సవిత ఫైర్

## బడుగు,బలహీన వర్గాల ద్రోహి జగన్

**అనంతపురం చీఫ్ బ్యూరో జనవరి 12 పల్లె వెలుగు** శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం తిప్పరాజు పల్లి గ్రామంలో గోకులం షెడ్ ను ప్రారంభించిన మంత్రి సవిత.అనంతరం ఎర్రయ్య గారి పల్లి గ్రామం నుండి మేరెడ్డి పల్లి గ్రామం వరకు 1 కోటి 14 లక్షల రూపాయల నిధులతో పూర్తి చేసిన బీటీ రోడ్డు ను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన మంత్రి సవితమ్మ గారు ఈ సందరరేగా మీడియాతో మాట్లాడుతూ శవ రాజకీయాలు చేసి,శవం దగ్గర కూడా నవ్వే జగన్ కి ,చంద్రబాబు గురించి మాట్లాడే హక్కు లేదని జగన్ పై మంత్రి సవితఫైర్ అయ్యారు.రాష్ట్ర వ్యాప్తంగ నేడు గోకులాలు ప్రారంభించాం, సంక్షేమంతో పాటు పశువుల క్షేమం కూడా ఆలోచిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని ,తిరుమలలో పొరపాటున జరగరానిది జరిగితే దాని మీద ఇంత రాజకీయం చేయాలా అంటూ జగన్ పై మండిపడ్డారు.జగన్ కు 5 సంవత్సరాల్లో ప్రజల పై లేని ప్రేమ,ఈ ఆరు నెలల్లో వచ్చిందివైసిపి హయంలో గతుకులు,గుంతల మయం అయ్యిన రోడ్లు ,నేడు నూతన రోడ్లతో స్వరా?ంధ్ర వైపు ఆంధ్రప్రదేశ్ పరుగులు తీస్తోందని అన్నారు. ,ఐరన్ లెగ్ అయిన జగన్ ను ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసారు,అయిన జగన్ కు బుద్ధి రాలేద అంటూ మండిపడ్డ మంత్రి సవిత.

నాడు మీ పాలన,మీ అభివ ృద్ధి చూసాం,నేడు కూటమి ప్రభుత్వ అభివ ృద్ధి,సంక్షేమం రాష్ట్రం తో పాటు ప్రపంచం కూడా చూస్తోందిని అనవసర మాటలు మాట్లాడటం మానేసి,ఇప్పటికైన బుద్ధి తెచ్చుకోండి అంటూ పులివెందుల ఎమ్మెల్యే జగన్ , వైసిపి నాయకులపై ఫైర్ అయ్యిన రాష్ట్ర బీసీ సంక్షేమం,చేనేత,జౌళి శాఖా మంత్రి సవితఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...



## భారతీయ సంస్కృతి పునరుజ్జీవనానికి కృషి చేద్దాం

## మాతృభాషను ప్రేమిద్దాం

## ప్రకృతిని కాపాడుకుందాం

## భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు

## 'ద వెన్యూ' ఫంక్షన్ హాల్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

# మూలాలను మరవొద్దు

**హైదరాబాద్: చీఫ్ బ్యూరో జనవరి 12 పల్లె వెలుగు** మన మూలాలను మరచిపోకూడదని భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు చెప్పారు. మన మూలాల్లో గొప్ప సంస్కృతి ఉందని, గొప్ప సామాజిక, ధార్మిక విలువలున్నాయని అన్నారు. ఆదివారం ఆయన హైదరాబాద్ అజీజ్ నగర్ వద్ద ఉన్న 'ద వెన్యూ ఫంక్షన్ హాల్' లో స్వర?భారత్ ట్రస్ట్ నిర్వహించిన సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ "కన్నతల్లిని, జన్మభూమిని, మాత ృదేశాన్ని మరవకూడదు. మనం తెలుగువారం. తెలుగులోనే మాట్లాడుకుందాం. ఇంగ్లిష్ భాష నేర్చుకోవచ్చు, ఆ భాషలో మాట్లాడవచ్చు. కానీ ఇంగ్లిష్ వారిలా మారవద్దు. వారి సంస్కృతికి బానిసలు కావద్దు." అని స్పష్టం చేశారు. పండగలు సమైక్యతా భావాన్ని బోధిస్తాయని శ్రీ వెంకయ్యనాయుడు చెప్పారు. సంక్రాంతి పండగ అంటే ప్రక ృతిని పూజించే, ప్ర ృక ృతిని ఆరాధించే, ప్రక ృతిని ప్రేమించే పండగ అని అన్నారు. "చీమలకు చక్కెర పెట్టి, పశువులకు దండం పెట్టే సంస్క ృతి మనది. ఆ సంస్కృతిని మరవద్దు." అని సూచించారు. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించే రోజే సంక్రాంతి అని, సూర్యుడే మన జీవితానికి వెలుగు అని శ్రీ వెంకయ్యనాయుడు చెప్పారు. "ఉదయం తలుపు తీయగానే సూర్యుడి కిరణాలతో ఇంట్లోకి వెలుగు వస్తుంది. అలాగే సూర్యుడితో మన జీవనం మమేకమయితే మన జీవితంలోకి వెలుగులు వస్తాయి. పిల్లలందరూ సూర్యోదయానికి పూర్వమే నిద్ర లేవడం అలవాటు చేసుకోవాలి. సూర్యరశ్మి వంటికి తగలాలి." అని చెప్పారు. అందరూ సానుకూల ద ృక్పథాన్ని అలవర్చుకోవాలని, అప్పుడు అంతా మంచే జరుగుతుందని అన్నారు.

" సంక్రాంతి సందరరేగా మన ముందు తరాలకు సంస్క ృతీ సంప్రదాయాలను చేరవేసేందుకు, మన పెద్దల వైభవాన్ని తెలియజేసేందుకు ప్రతి ఒక్కరూ 10 అంశాల మీద ద ృష్టి పెట్టాలన్నది నా ఆకాంక్ష మన మూలాలకు తరలి వెళదాం. భారతీయ సంస్క ృతి పునరుజ్జీవనానికి క ృషి చేద్దాం. సేవా కార్యక్రమాల్లో పాల్గొందాం పాశ్చాత్య జీవనాన్ని అనుకరించటం మానుకుని, భారతీయులుగా జీవనం సాగిద్దాం.

ఆరోగ్యాన్ని కాపాడే మన సంప్రదాయ ఆహారమే తీసుకుందాం. ప్రక ృతి వ్యవసాయానికి ప్రాధాన్యత పెంచి, రసాయనాల వాడకాన్ని విడనాడుదాం.మన భారతీయ మాత ృభాషలను గౌరవించి, ప్రోత్సహించి, మాత ృభాషా పరిరక్షణకై ఉద్యమిద్దాం మన సంపన్నమైన సామాజిక వ్యవస్థను సమగ్ర రూపానికి తీసుకువచ్చిన కుటుంబ వ్యవస్థను కాపాడుకుందాం.

సంపదను పెంచుకుంటూ అందులో కాస్త ఇతరులతో పంచుకుందాం. ప్రక ృతిని ప్రేమిద్దాం. ప్రక ృతితో కలిసి జీవిద్దాం. వ్యాయామం చేద్దాం.. మన ఆట, మన పాట, మన బాట, మన మాట, మన భాష, మన యాస, మన గోస, మన కట్టు, మన బొట్టు మరచిపోకుండా కాపాడుకుందాం.

మనము మన బాధ్యతలను, కర్తవ్యాలను, పనులను నిర్వర్తించి దేశ భవిష్యత్తుకు సహకరిద్దాం. " అని సూచించారు.

అంతకు ముందు తెలుగుదనం ఉట్టిపడేలా, పల్లె వాతావరణం కళ్లకు కట్టేలా ద వెన్యూ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను వెంకయ్యనాయుడుతన సతీమణి ఉషమ్మగారు, ఇతర కుటుంబసభ్యులతో కలిసి సందర్శించారు. హరిదాసు సంకీర్తనలు, భోగిమంటలు, గాలిపటాలతో ఆవరణ కళకళలాడింది. వెంకయ్యనాయుడు దంపతులు ఎంతో ఉత్సాహంతో గాలిపటాలను ఎగరవేశారు. పాతకాలపు మంచాలపై కుటుంబసభ్యులతో కలిసి కూర్చొని తాము పల్లెలో గడిపిన బాల్యాన్ని గుర్తు



చేసుకున్నారు. వ్యవసాయ సంస్క ృతిని ప్రతిబింబించే విధంగా ఎడ్లబండి, రోళ్లు, రోకళ్లు, తిరగలి తదితర ఉపకరణాల ప్రదర్శన ఆకట్టుకుంది. పల్లె సంస్కృతిని గుర్తు చేస్తూ చక్కటి ఏర్పాట్లు చేశారని ద వెన్యూ ఫంక్షన్ హాల్ యజమాని తుమ్మల సంపత్ ను అభినందించారు.

ఈ సందరరేగా సంక్రాంతి ప్రాశస్త్యాన్ని ఆధ్యాత్మిక, లౌకిక కోణంలో శతావధాని ఆముదాల మురళి వివరించారు. తెలుగు జానపద వైభవాన్ని, సంక్రాంతి వైభవాన్ని కళ్ళకు కట్టేలా తమ గానము, జానపద న ృత్య ప్రదర్శనతో డాక్టర్ లింగా శ్రీనివాస్ బ ృందం అలరించింది. తెలుగు పద్యగానంతో చిరంజీవి విష?భట్ల కార్తీక్ అలరించాడు. స్వర?భారత్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి దీపావెంకట్ గారు వందన సమర్పణ చేశారు. అంతకుముందు తుమ్మేటి రఘోత్తమ్ రెడ్డి గారు, మరికొందరు రచనలతో రైతునేస్తం వారు ప్రచురించిన 'వందని వంటలు', రఘోత్తమరెడ్డిగారి 'మిద్దెతోట ' పుస్తకానికి హిందీ అనువాదమైన 'బాగ్ వని' పుస్తకాలను వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. సంక్రాంతి సంబరాల్లో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డి, అనకాపల్లి ఎంపీ సి.ఎం.రమేశ్, ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్, వై.ఎస్.చౌదరి, డీఆర్డీవో పూర్వఛైర్మన్ సతీశ్ రెడ్డి, ప్రముఖ చలనచిత్ర నటుడు బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు



# సంక్రాంతి పండుగ అందరూ ఘనంగా చేసుకోవాలి

### తెలుగింటి పెద్ద పండుగ సంక్రాంతి

### సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

### చాట్రాయి మండలం కొత్తగూడెంలో సంక్రాంతి సంబరాల్లో సతీ సమేతంగా పాల్గొని భోగి మంటను ప్రారంభించిన మంత్రి పార్థసారథి

### సూర్య భగవానుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి..



**ఏలూరు చీఫ్ బ్యూరో,జనవరి 12: పల్లె వెలుగు** తెలుగింటి పెద్ద పండుగ సంక్రాంతి అని రాష్ట్ర గ ృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. ఆదివారం చాట్రాయి మండలం కొత్తగూడెంలో గ్రామంలో సంక్రాంతి సంబరాలు రంగ రంగ వైభవంగా ప్రారంభించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి ,కమలా లక్ష్మీ దంపతులకు తొలుత వేద మంత్రాలతో బాజా భజింత్రాలతో ,ఎడ్ల బండిపై ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం శ్రీ రామ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి దంపతులు భోగి మంటలు వెలిగించి ఎంతో ఉత్సాహంతో సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు.గంగిరెడ్డి విన్యాసాలు,ముగ్గుల పోటీలు తిలకించారు. ఈ సందరరేగా రాష్ట్ర మంత్రి పార్థసారథి మాట్లాడుతూ సంవత్సరం మొట్ట మొదటిగా వచ్చే పండుగ సంక్రాంతి అని, ఇది రైతుల పండుగ అన్నారు.

సాంప్రదాయాలు, అచారాలు మనదేశ సంపదని వాటిని గుర్తు చేసేదే ఈ సంక్రాంతి పండుగ అని మంత్రి పేర్కొన్నారు. సూర్య భగవాణుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ అందరి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. నూజివీడు నియోజకవర్గ ప్రజలు, జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో చీకటి తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. సూర్య భగవానుడు ఆశీస్సులతో రాష్ట్రంలోని, జిల్లాలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివ ృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు. అలాగే రాష్ట్ర సమగ్రాభివ ృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు అమలుకు ప్రజలు సహకరించాలన్నారు.రైతులంతా సుఖ సంతోషాలతో ఉండాలంటే సకాలంకో వర్షాలు కురవాలి ప్రక ృతి సహకరించాలని దానికి ఆ సూర్య భగవానుడి కరుణా కటాక్షం ఉండాలని అన్నారు సూర్య భగవానుడి ఆశీస్సులతో ప్రక ృతి వైపరీత్యాలు తొలగి ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలన్నారు. భగవంతుని చల్లని దీవెనలు రాష్ట్ర ప్రభుత్వంపై ఉండి తద్వారా ప్రజలకు మంచి పరిపాలన అందాలన్నారు. సంక్రాంతి సందర్భంగా దేవుళ్ళ అందరి ఆశీస్సులతో మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలకు అంతా మేలు జరుగుతుందన్నారు. నూజివీడు నియోజకవర్గం అభివ ృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న అన్నారు. రానున్న 3 సంవత్సరాల్లో అమరావతిలో దేశంలో ఎక్కడా లేని రాజధాని నిర్మించబోతున్న కూటమి ప్రభుత్వం వరల్డ్ బ్యాంక్ ఆర్థిక సహాయంతో దేశంలోనే నెంబరు 1 రాజధానిని నిర్మించబోతున్న కూటమి ప్రభుత్వం చిత్త శుద్దితో అభివ ృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి మన నారా చంద్రబాబు నాయుడు వారి సంకల్పానికి మనమందరం సహకరించాలని కోరారు రాష్ట్ర అభివ ృద్ధికి సంక్షేమం కోసం రోజుకి 14 గంటలు కష్టపడుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్నారు. భావి తరాల అభివ ృద్దే అజెండాగా పనిచేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ప్రపంచ దేశాలన్నీ పర్యటించి సాంకేతికను నూతన విధానాలన్ని జోడించి రాష్ట్ర అభివ ృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి మన చంద్రబాబు అన్నారు త్వరలో చింతలపూడి ప్రాజెక్టును పూర్తి చేసి నియోజకవర్గ ప్రజల త్రాగు సాగు నీటి కష్టాలు త్వరలో తీరుస్తున్న ప్రభుత్వం మాది అన్నారు అలాగే గొప్ప విజన్ ఉన్న యువనాయకుడు మన నారా లోకేష్ బాబు అన్నారు ఎంతో అనుభవం చిత్త శుద్ది ఉన్న నాయకుడు మన ముఖ్యమంత్రి అన్నారు. రైతుల నుండి ధాన్యం కొన్న 48 గంటల్లో నగదు జమ చేస్తున్న ప్రభుత్వం మాది మంత్రి 20 కోట్లతో పలు అభివ ృద్ధి కార్యక్రమాలు నూజివీడు నియోజకవర్గంలో రూ,20 కోట్లతో అభివ ృద్ధి కార్యక్రమాలు త్వరలో పూర్తి చేస్తామన్నారు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేరుస్తున్న ప్రభుత్వము కూటమి ప్రభుత్వం ప్రజలు తమకు అందించిన అఖండ విజయాన్ని బాధ్యతగా స్వీకరించి పేద ప్రజల సంక్షేమానికి, రాష్ట్రాభివ ృద్ధికి క ృషి చేస్తామని అన్నారు ప్రజలు తమపై నమ్మకం ఉంచి అందించిన విజయాన్ని బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ప్రజల ఆశలు , ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయడు క ృతనిశ్చయంతో ఉన్నారన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే 5 ప్రధాన అంశాలపై చంద్రబాబునాయుడు సంతకాలు చేశారని, వాటిని పూర్తిస్థాయిలో నెరవేరుస్తున్నారన్నారు.రాష్ట్రంలో రూ.16 వందల కోట్లతో పలు అభివ ృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని పేదలకు పెన్షన్ ను 3 వేల నుండి 4 వేల రూపాయలకు పెంచడమే కాక 3 నెలల బకాయిలను కూడా జులై, 1వ తేదీనే అందించారన్నారు. వికలాంగులకు రూ,6 వేలు,ఫెంక్షన్ అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిది అని మంత్రి అన్నారు, యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా నైపుణ్యాభివ ృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం త్వరలో కల్పిస్తామన్నారు.ఉచిత గ్యాస్ పంపిణీ దీపావళినుండి అందించామని రాష్ట్రంలోని 61 లక్షల మంది వ ృద్దులు, దివ్యాంగులకు ఒకటవ తేదీనే పెన్షన్ అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం చేసినప్పటికీ ఇచ్చిన ప్రతీ హామీని తప్పనిసరిగా నెరవేరుస్తామన్నారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ స్మరణ్ రాజు,డిఎస్పి ఏస్.ప్రసాదరావు,స్థానిక నాయకులు తెలుగుదేశం జనసేన కూటమి నాయకులు, గ్రామ పెద్దలు,వెంకటేశ్వరరావు, శ్రీనివాసు, రమేష్, నాగేశ్వరరావు, ఎమ్, సుబ్రహ్మణ్యం, రఘునాథ్, హరినాథ్,గ్రామ పెద్దలు, ప్రజలు, మహిళలు చిన్నారులు,పెద్ద పెద్ద ఎత్తున పాల్గొని సంక్రాంతి సంబరాల్లో పాల్గొని సంబరాలు తిలకించి ఆనందించారు



# యువత దేశానికి విలువైన సంపద

## నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు స్వామి వివేకానంద విగ్రహానికి నివాళులు



**కర్నూలు పల్లె వెలుగు ..** స్వామి వివేకానందుని మాటలు తారకమంత్రాలుగా భావించి స్వశక్తితో ఎదిగే ప్రయత్నం చేస్తే యువత దేశానికి విలువైన సంపదగా నిలుస్తారని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. ఆదివారం జాతీయ యువజన దినోత్సవం సందరరేగా, రాజ్ విహార్ కూడలిలోని స్వామి వివేకానంద విగ్రహానికి కమిషనర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ ఏటా జనవరి 12న స్వామి వివేకానంద జయంతిని నిర్వహించుకుకుంటామని, అదేరోజు వివేకానందునికి యువతతో లోతైన అనుబంధం ఉన్నందున కేంద్ర ప్రభుత్వం జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. యువతను సరైన మార్గంలో నడిపించేందుకు వివేకానంద ఎన్నో విజయ రహస్యాలను అందరితోనూ పంచుకున్నారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది యువత వివేకానందుడిని ఆదర్శంగా తీసుకుంటారన్నారు. ప్రపంచంలోనే అత్యధికంగా యువత ఉన్న దేశం మనదే అని, దేశాభివ ృద్ధిలో యువత పాత్ర చాలా కీలకమని, వివేకానందుని సూార్తిగా తీసుకుని దేశాభివ ృద్ధికి యువత పాటుపడాలని సూచించారు. యువత స్వామి వివేకానందమార్గంలో పయనించి ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలన్నారు. ప్రపంచంలో ప్రతి దేశం, ప్రతివ్యక్తి స్వామి వివేకానందుడిని ఎంతగానో గౌరవిస్తారని, దానికి కారణం వివేకానంద భారతదేశం తరపున అమెరికా వెళ్లి తన మాట తీరుతో అక్కడి ప్రజలందరి చేత శభాష్ అనిపించుకున్నారన్నారు. ఆయన ఆలోచనలు, ఆశయాలను అనుసరించిన వారి వ్యక్తిత్వం కచ్చితంగా మారుతుందన్నారు.

# అరచేతిలో అధునాతన వ్యవసాయ విజ్ఞానం ఏఓ పవన్ కుమార్..

**వెలుగోడు జనవరి 12పల్లె వెలుగు** వెలుగోడు మండలం గ్రామీణ రైతుల సైతం చరవాణి ద్వారా వ్యవసాయానికి సంబంధించిన వాతావరణ సమాచారం,చీడ పీడల నివారణ చర్యలను, మార్కెటింగ్ కు సంబంధించిన సమాచారాన్ని పొందవచ్చని వెలుగోడు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు.వారు మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు ఆహారధాన్య పంటలైనా, పండ్ల తోటలు లేదా కూరగాయ సాగులో మొక్కలు నాటినప్పటి నుండి వాటి పోషణ, సస్యరక్షణ, సకాలంలో పూత, కాయి రావడానికి చర్యలు చేపట్టడం, రవాణా, మార్కెటింగ్ మొదలగు సమాచారాన్ని సకాలంలో అందించడానికి ఇ-సాంకేతికత తోడ్పడుతుంది. వాణిజ్య పంటలు, ఉద్యాన ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేయాలని ఆశించే యువ రైతాంగం, దిగుమతికి అనువైన రకాలను, సాంకేతిక పరిజ్ఞానన్ని పొందడంలో ఇ-సాంకేతిక సహాయ పడుతుంది, రైతులు ఈ-సాంకేతికతను ఉపయోగించుకుని వారు సాగు చేసే పంటలలో ఎదురయ్యే సమస్యలను తమ వ్యవసాయ క్షేత్రంలోనే ఉండి చరవాణి లోని మొబైల్ అనువర్తనాల ద్వారా తెలుసుకోవచ్చు.ప్రస్తుతం స్మార్ట్ ఫోన్లవినియోగం రైతు స్థాయిలో బాగా పెరగడం వల్ల రైతులు ఇంటర్నెట్ ను ఉపయోగించుకుని గూగుల్ ప్లే స్టోర్ నుంచి అగ్రి ఆప్ లను డౌన్లోడ్ చేసుకుని పంటల సాగుకు ఉపయోగించుకోవచ్చు. రైతులు కంప్యూటర్ లేదా మొబైల్ ఫోన్ లోని యుట్యూబ్ అనువర్తనాలను క్లిక్ చేయడం లేదా యుట్యూబ్ లో టైపు చేయడం ద్వారా రైతులు తమకు అవసరమైన సమాచారాన్ని పొందవచ్చు. వారి సందేహాలను నిపుణుల ద్వారా నివృత్తి చేసుకోవచ్చు. ప్రస్తుతం రైతులకు కింద తెలిపిన వివిధ సాంకేతిక పరిజ్ఞాన అనువర్తనాలు ఎన్నో అందుబాటులో ఉన్నాయని ఏవో పవన్ తెలిపారు.

పాడిపంటలు యుట్యూబ్ ఛానల్ :ఈ యుట్యూబ్ ఛానల్ ద్వారా పంటల సాంకేతిక పరిజ్ఞానం, రైతుల విజయ గాథలు, సమగ్ర సస్య రక్షణ పద్ధతులు, అదనపు ఆదాయ వనరులు, పంట ఉత్పతులకు విలువలు జోడించే విధానాలు, వ్యవసాయ యాంత్రీకరణ తదితర అంశాలను పొందుపరిచారు. రైతులు తమ చరవాణిలో ఈ యుట్యూబ్ ఐకాన్ క్లిక్ చేయడం ద్వారా నూతన వీడియోలను త్వరగా వీక్షించవచ్చు. శాస్త్రవేత్తలు పరిశోధన చేసి రూపొందించిన విలువైన వ్యవసాయ సమాచారాన్ని ఈ యూట్యూబ్ ఛానల్ ద్వారా రైతులు వీక్షించవచ్చు. ఈ సేవలు పూర్తిగా ఉచితంగా పొందవచ్చు. యుట్యూబ్ మాత్రమే కాకుండా ఫేస్బుక్, ట్విట్టర్ ద్వారా కూడా రైతులు అధునాతన సాంకేతికతను పొందవచ్చు.

ఎం- కిసాన్ అప్లికేషను- ఎస్.ఎం.ఎస్. పోర్టల్ ద్వారా రైతులు ఎలాంటి రుసుము లేకుండా వ్యవసాయ ఆధారిత సమాచారాన్ని శాస్త్రవేత్తల నుండి పొందవచ్చు. వంట కాలంలో రోజువారి వాతావరణ పరిస్థితి, వర్షపాతం, గాలిలో తేమ శాతం, వాతావరణ పీడనం, ఉషో?గ్రతలు, ఈదురుగాలులు వంటి పలు అంశాలకు సంబంధించిన సమాచారం తెలుసుకోవచ్చు. ఇ- నామ్ ( ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ ) : ఇది రైతులు పండించిన పంటకు మంచి మద్దతు ధర చేకూర్చడానికి భారతదేశ గవర్నమెంట్ ఇ-నామ్ అనే పోర్టల్ ను రూపొందించింది. ఈ పోర్టల్ ద్వారా రైతులు మార్కెట్ ఆవరణలోనే తమ వ్యవసాయ ఉత్పతులను మంచి మద్దతు ధరకు అమ్మవచ్చు. భారతదేశంలోని ఏ మార్కెట్లో నైన మధ్యవర్తుల ప్రమేయం లేకుండా తాము పండించిన 25 రకాల పంట ఉత్పత్తులను అమ్ముకోవచ్చు. ఈ విధానం ద్వారా రైతులు తాము పండించిన పంట ఉత్పత్తులకు ఎలక్ట్రానిక్ వేలం వేదిక, శాస్త్రీయంగా గ్రేడింగ్ చేయడం ద్వారా అధిక ధరను సకాలంలో, పొందవచ్చు. ఎన్.పిఎస్ఎస్ (నేషనల్ పెస్ట్ సర్వేలెన్సు సిస్టం), పిడిఎస్ఎస్ (వెస్టన్ డిసీజ్ సర్వేలెన్ సిస్టం) మరియు ప్లాంటిక్స్ -ఈ వ్యవసాయ మొబైల్ యాప్ లు తెలుగు రైతుల అవసరాలకు అనుగుణంగా ఇక్రిశాట్ వారు రూపొందించారు. రైతులు స్మార్ట్ ఫోన్ లోని కెమెరా సహాయంతో తెగులు సోకినా మొక్క భాగాన్ని, పోషక లోపాలు గల మొక్కల ఫోటోలను ఆప్ కు అనుసంధానం చేయగా సంబంధిత తెగులు మరియు చీడపురుగుల నివారణ చర్యలు వెంటనే అందుతాయి.

కిసాన్ సువిధ : ఈ ఆప్లికేషన్ ద్వారా రైతులు ప్రతిరోజు, తదుపరి ఐదు రోజులకు తమ ప్రాంతానికి సంబంధించిన వాతావరణ సూచనలను, మార్కెట్ ధరలను, వ్యవసాయ సూచనలను, చీడపీడల నివారణ చర్యల గురించి తెలుసుకోవచ్చు.

పూసా క ృషి -భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ, న్యూ ఢిల్లీ, పరిశోధనా సంస్థలు, గ్రామీణ ప్రాంతాల్లో రైతులు వ్యవసాయ వాణిజ్య కేంద్రాలను ఏర్పరచుకుని స్వయం ఉపాధితో పాటు మరికొంత మందికి ఉపాధి అవకాశాలు పెంచాలనే ఉద్దేశ్యంతో "పూసా క ృషి" అనే చరవాణి అనువర్తనాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చారు. దీని ద్వారా



రైతులు వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేటప్పుడు కావలసిన సాంకేతిక, ఆర్థిక సహాయాన్ని పొందవచ్చు.

ఇఫ్కో కిసాన్ : ఈ అప్లికేషన్ ఇండియన్ ఫార్మర్ ఫెర్టిలైజర్ కో ఆపరేటివ్ లిమిటెడ్ వారు రూపొందించారు. దీని ద్వారా వాతావరణ, మార్కెట్ సంబంధిత సలహాలు, సూచనలు, సందేశాలు అందిస్తారు. ఈ అనువర్తనం ద్వారా రైతులు నేరుగా వ్యవసాయ నిపుణునితో మాట్లాడవచ్చు. నిపుణులు సమస్య తెలుసుకుని నివారణ మార్గాలను సూచిస్తారు.

క్రాప్ ఇన్సూరెన్స్ అప్ : ఈ అప్లికేషన్ రైతుల పంటలకు సంబందించిన క్రాప్ ఇన్సూరెన్స్ (పంట బీమా) వివరాలను అంధిస్తుంది. నోటిఫైడ్ పంటలకు సంబంధించిన బీమా. ప్రీమియంను, ఎంత విస్తీరా?నికి ఎంత మొత్తం ప్రీమియం చెల్లించాలి అనే వివిధ రకాల సమాచారాన్ని రైతులకు అందిస్తుంది.

ఇవే కాకుండా కేవలం పంటలకు సంబంధించిన అనగా వరికి సంబంధించి వరి ఎక్స్పర్ట్ సిస్టం, చెరుకు కు కెన్ అడ్వైసర్, వేరుశనగకు మన వేరుశనగ, దానిమ్మకు సోలాపూర్ ఆనర్, పశువులకు పశు పోషణ్, డైరీ తెలుగు, ఫిషర్ (ఫ్రెండ్లీ, మై అగ్రి గురు నా వంట, అగ్రి మార్కెట్ అను వివిధ రకాల చరవాణి అనువర్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయి.

ఈ విధంగా రైతులు ఆధునిక వ్యవసాయ రంగాల్లో రైతు స్థాయిలో నూతన సమాచార సాంకేతిక వ్యవస్థలైన ఆకాశవాణి, టెలివిజన్, కమ్యూనిటీ రేడియో, యు ట్యూబ్ ఛానల్, కిసాన్ కాల్ సెంటర్, వాట్అప్, ఇ-సాగు వంటి అనేక రకాలుగా ఎలక్ట్రానిక్ ఆధారిత సమాచారాన్ని పొంది వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవాలి. పరిశోధనా ఫలాలు సకాలంలో రైతులకు చేరవేయటంలో ఇ- సాంకేతిక ఎంతో ఉపయోగపడుతుంది కావున రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఏవో పవన్ కోరారు.

# కురువల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

## ఎం.పి బస్తిపాటి నాగరాజు



**కర్నూలు పల్లె వెలుగు** .....కురువ కులస్తులు ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు క ృషి చేస్తానని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు పేర్కొన్నారు.. నగరంలో ని ఎం.పి కార్యాలయంలో కల్లూరు మండలం కురువ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురువ సామాజిక వర్గానికి చెందిన తాను ఎం.పి గా పోటీ చేసిన సమయంలో కురువలందరూ పార్టీలకు అతీతంగా ఏక తాటి పైకి వచ్చి తన విజయానికి ఎంతగానో శ్రమించారన్నారు.. కుల బాంధవులందరికీ ఎప్పటికి రుణ పడి ఉంటానన్న ఆయన..పార్లమెంటులో కురువల సమస్యల పై గళం విప్పుతానన్నారు..ఇక కురువలు రాజాకీయంగా ఎదగాలని, ప్రతి ఎన్నికల్లో పోటీ చేసి తమ సత్తా చాటాలని ఎం.పి పిలుపునిచ్చారు.. అనంతరం ఎం.పి నాగరాజు ను కురువ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా గొర్రెల పెంపకదారుల సహకార సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు , కల్లూరు మండల కురువ సంఘం నాయకులు పాల్గొన్నారు..

# జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, పల్లె వెలుగు** ......జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శుభాకాంక్షలు తెలియజేశారు.

సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో, భోగభాగ్యాలతో, సిరి సంపదలతో తులతూగుతూ ఉండాలని, భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ఆనందంగా జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.. సంక్రాంతి పండుగను మొదటి రోజు భోగి మంటలతో, రెండవ రోజు సంక్రాంతి పండుగను పొంగలి, పిండివంటలతో, పితృ దేవతలు, దేవుళ్ల పూజలతో, మూడవ రోజు కనుమ పండుగను కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలని, ప్రజలందరికీ మంచి జరగాలని జిల్లా కలెక్టర్ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# అపహరించబడిన బాలుడు క్షేమముగా లభ్యం...

**గుట్టు రట్టు అవుతుందని తల్లిదండ్రుల ఇంటి వద్దే బాలుడిని వదిలి వెళ్ళిన దుండగలు.**

**నిందితుల కోసం గాలింపు చర్యలకు ఆదేశం.**

**బాలుడు ఆచూకి కృషి చేసిన పోలీసులను అభినందించిన ....**

**కర్నూలు జిల్లా ఎస్పీ**

**జి. బిందు మాధవ్ ఐపియస్ .**

**కర్నూలు పల్లె వెలుగు** .......గత నెల 20 వ తేదీన కర్నూలు నాలుగవ స్టేషన్ పరిధిలో కిడ్నాప్ కు గురైన బాలుడి కథ ఎట్టకేలకు సుఖాంతం అయిందని, బాలుడు క్షేమంగా లభించాడని కర్నూలు డిఎస్పి జె. బాబు ప్రసాద్ తెలిపారు. బాలుడి తల్లిదండ్రులను ఆదివారం కర్నూలు నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ కు పిలిపించి బాలుడిని వారికి అప్పగించారు.ఈ సందర్భంగా బాలుడి కిడ్నాప్ కేసు వివరాలను కర్నూలు డి ఎస్పీ వెల్లడించారు. డిల్లీ ప్రాంతం నుండి వచ్చి కర్నూల్ - కోడుమూర్ శివార్లలో గుడిసెలు వేసుకొని రోడ్డు పై పిల్లల బొమ్మలు అమ్ముకొని జీవించే ఆజిత్ రాథోడ్, అతని భార్య ఆశా, తన పిల్లలతో కలసి జీవిస్తున్నారు.గత నెల 20 వ తేదీన అర్ధ రాత్రి గుడిసెలో నిద్రిస్తుండగా వారి 8 నెలల చిన్న కొడుకు ఆకాష్ రాథోడ్ ను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసినట్లుగా కర్నూలు నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు నగరం లోని పోలీసు



అధికారులందరూ బ ృందాలుగా ఏర్పడి విస్త ృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఆవకాశం ఉన్న అన్నీ ప్రాంతాల లోని సీసీ కెమెరాలను పరిశీలించారు. అనుమానిత మొబైల్ నెంబర్ లను సేకరించి విచారిస్తూ, అనుమానిత వ్యక్తులను తనిఖీ లు చేస్తూ, కర్నూలు జిల్లాతో పాటు కర్నాటక, తెలంగాణ రాష్ట్రాలలో కూడా గాలింపు చర్యలు చేపట్టారు.కిడ్నాప్ అయిన బాలుడు పోలీసు చర్యల పలితముగా గత రాత్రి సుమారు 11 గంటల ప్రాంతములో తప్పిపోయిన బాలుడు ఆకస్మికముగా తల్లి దండ్రుల ఇంటి కి దగ్గరలో క్షేమముగా కనిపించాడు.

పోలీసుల నిర్విరామ చర్యలు చేపట్టడముతో కిడ్నాప్ చేసిన వారు తమ గుట్టు బయట పడుతుందనే భయం తో కిడ్నాప్ అయిన పిల్ల వాడిని తన తల్లి దండ్రుల వద్దనే వదిలి పారిపోయినట్లు ప్రాథమికముగా తెలుస్తుంది. జిల్లా ఎస్పీ కి, కర్నూలు పోలీసులకు బాలుడి తల్లిదండ్రులు , బంధువులు సంతోషం వ్యక్తం చేస్తూ తమ క ృతజ్ఞతలు తెలుపుకున్నారు. అయినప్పటికి కిడ్నాప్ చేసిన నిందితుల కోసం పోలీసులు తీవ్రముగా గాలింపు చర్యలు చేపట్టినట్లు మరియు కిడ్నాప్ అయినప్పటి నుండి ఈ రోజు వరకు నిర్విరామ దర్యాప్తు చేసిన కర్నూల్ %×ఎ% టౌన్ సిఐ మధుసూధన్ గౌడ్ ని, %వా×% చంద్రశేఖర్ లను మరియు ఈ గాలింపు చర్యలలో భాగమయిన ఇతర పోలీసు అధికారులను కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ , కర్నూలు %ణూా% జె. బాబు ప్రసాద్ ఆభినందించారు. బాలుడిని కిడ్నాప్ చేసిన నిందితులను త్వరగా పట్టుకొమ్మని సంబందిత పోలీసు అధికారులను కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ ఆదేశించారు.

# సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలి

## రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

## - రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్



**కర్నూలు, పల్లె వెలుగు** .......తెలుగు ప్రజలకు సంక్రాంతి పండుగ ఎంతో ముఖ్యమైన పండుగని, మూడు రోజులపాటు నిర్వహించుకునే ఈ పండుగను ప్రజలంతా ఆనందంగా జరుపుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి ప్రజలందరి జీవితాల్లో నిత్య నూతన వెలుగులు నింపి, ఆయురారోగ్య అష్ట ఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో, చిరునవ్వులతో, సిరి సంపదలతో తులతూగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని మంత్రి తెలిపారు..ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేత ృత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివ ృద్ధి పథంలో పయనిస్తూ ముందుకు సాగాలని, ప్రజలందరికీ జరగాలని ఆయన రాష్ట్ర ప్రజలందరికీ భోగి - సంక్రాంతి - కనుమ పండుగల శుభాకాంక్షలు తెలిపారు..

# దుబాయ్ రేసింగ్ ఈవెంట్ లో హీరో అజిత్ కు 3వ స్థానం... ప్రశంసల వర్షం

తమిళ అగ్ర హీరో అజిత్ కుమార్ బైక్, రేసర్ కూడా. తాజాగా ఆయన దుబాయ్ 24హెచ్ కార్ రేసింగ్ ఈవెంట్లో హేమాహేమీలతో పోటీ పడి మూడో స్థానంలో నిలవడం విశేషం. ప్రొఫెషనల్ డ్రైవర్లు పోటీ పడిన ఈ సర్క్యూట్ రేస్ లో ఆయన టీమ్ పోడియం ఫినిష్ అందుకోవడం హైలైట్ గా నిలిచింది. అజిత్ టీమ్ ఈ రేసులో జీటీ4 కేటగిరీలో పోటీపడింది.

రేసు ముగిసిన వెంటనే అజిత్ భారత జాతీయ పతాకం చేతబూని సర్క్యూట్ లో కలియదిరిగారు. జెండా ఊపుతూ తన ఆనందోత్సాహాలను ప్రదర్శించారు.

కాగా, అజిత్ దుబాయ్ కార్ రేసులో పతకం సాధించడంతో ఆయనపై ప్రశంసల వర్షం కురుస్తోంది. టాలీవుడ్ యువ హీరో అక్కినేని నాగచైతన్య కూడా అజిత్ సాధించిన విజయం పట్ల స్పందించారు. "అజిత్ సార్... అదరగొట్టారు మీరు! ఏం జర్నీ, ఏం విజయం! మమ్మల్నిందరినీ గర్వించేలా చేసినందుకు మీకు శుభాభినందనలు" అంటూ ట్వీట్ చేశారు.

ఇక, తమిళనాడు బీజేపీ చీఫ్ అన్నామలై కూడా అజిత్ ఘనత పట్ల స్పందించారు. అజిత్ సాధించిన విజయం భారత్ కు గర్వకారణమని తెలిపారు. ఏ రంగంలో అడుగుపెట్టినా తన అంకితభావం, తపనతో లెక్కలేనంతమందికి అజిత్ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని కొనియాడారు.

ఇదే రేసింగ్ ఈవెంట్లో కొన్ని రోజుల కింద అజిత్ కారు ప్రాక్టీస్ సెషన్ లో ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. వేగంగా దూసుకొచ్చిన అజిత్ కారు... ప్రొటెక్షన్ వాల్ ను ఢీకొని గింగిరాలు తిరుగుతూ రోడ్డుపై నిలిచిపోయింది. అయితే అజిత్ కేమీ ప్రమాదం కలగలేదు. ఆయనను మరో వాహనంలో రేసింగ్ ట్రాక్ నుంచి తరలించారు.



# పజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం..."రద్దు

## -జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా




**నంద్యాల ప్రతినిధి. జనవరి 12 .పల్లె వెలుగు** సోమవారం 13 వ తేదీన భోగి, సంక్రాంతి (ప్రభుత్వ సెలవు దినం) పండుగ అయినందున" ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంను రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసలతో జిల్లా ఎస్పీ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక " కార్యక్రమానికి రావొద్దని తెలిపారు.జిల్లా ప్రజలు ( ఫిర్యాదుదారులు) ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# శ్రీశైలం సంక్రాంతి బ్రహ్మోత్సవాలు






**శ్రీశైలం. జనవరి 12 . పల్లె వెలుగు**

శ్రీశైలం సంక్రాంతి బ్రహ్మోత్సవాలు మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకుని పంచాహ్నిక దీక్షతో ఏడు రోజులపాటు నిర్వహింపబడే సంక్రాంతి బ్రహ్మోత్సవాలు రెండవ నాడైన ఆదివారం శ్రీ స్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించ బడ్డాయి. ఉత్సవాలలో భాగంగానే యాగశాల యందు శ్రీచండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోకకల్యాణంకోసం చతుర్వేద పారాయణలు, జపాలు, రుద్రపారాయణ చేయడం జరిగింది. తరువాత మండపారాధనలు, పంచావరణార్చనలు, రుద్రహోమం కార్యక్రమాలు ఆగమశాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి. అదే విధంగా ఈ సాయంకాలం ప్రదోషకాలపూజలను, హోమాలను జరిపించిన తరువాత జపానుష్టానాలు జరిపించబడతాయి.

**భృంగివావాన సేవ**

ఈ బ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలో భాగంగా ఆదివారం సాయంకాలం శ్రీ స్వామిఅమ్మవార్లకు భృంగివాహనసేవ జరిపించబడుతుంది.

ఈ సేవలో శ్రీ స్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకారమండపంలో భృంగివాహనంపై వేంచేపు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడతాయి. తరువాత పురవీధులలో గ్రామోత్సవం జరిపించబడుతుంది. గ్రామోత్సవములో జానపద కళారూపాల ప్రదర్శన, కోలాటం తదితర కార్యక్రమాలను ఏర్పాటు చేయబడింది.











భృంగివాహనసేవ



## సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలో పెద్ద ఎత్తున పాల్గొన్నా మహిళలు.



**డోన్ పల్లె వెలుగు డిసెంబర్ 12** ఎమ్ ఎస్ ఆర్ యూత్ ఆధ్వర్యంలో "సంక్రాంతి పండుగ" సందరరేగా మహిళలకు ముగ్గుల పోటీలు డోన్ పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి వారి కార్యాలయం నందు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి గారి సతీమణి మన్నే మల్లీశ్వరమ్మ , డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు గారి సతీమణి చాటకొండ సునిత, మన్నే భారతి, కొండ ఉషారాణి, శాలిని ప్రకాష్, శంకుతల, మన్నే సాత్వీక,మన్నే కావ్య గారు, తదితరులు హాజరయ్యారు.

ముగ్గులపోటిలో గెలుపొందిన వారు

1. మొదటి బహుమతి కె.ప్రసన్న లక్ష్మి – ఆర్టీసీ బస్టాండ్, డోన్.
2. రెండవ బహుమతి లక్ష్మిరేణుక –బేతంచేర్ల
3. మూడవ బహుమతి డి.పావణి –గోసానిపల్లె
4. నాలుగవ బహుమతి ఆదిలక్ష్మి –ఇందిరానగర్, డోన్
5. ఐదవ బహుమతి జి.నిత్యశ్రీ –ఆటోనగర్, డోన్
6. ఆరవ బహుమతి కవిత – ప్యాపిలి

గెలిపొందారు. ఈ కార్యక్రమంలో డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి, యువ నాయకులు ధర్మవరం మన్నే భరత్ కుమార్ రెడ్డి మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

బహుమతి దాతలు: మొదటి బహుమతి దాత:డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు,రెండవ బహుమతి దాత : నంద్యాల జిల్లా టిడిపి బిసి సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల మల్లిఖార్జున, మూడవ బహుమతి దాతలు :చనుగొండ్ల కాశీవిశ్వనాథ్ , ఎర్రిస్వామి గౌడ్, గుండాల జగన్, బబ్లూ యాదవ్ తెలుగుయువత నాయకులు, నాలుగవ బహుమతి దాతలు:డోన్ పట్టణ టిడిపి తెలుగుయువత అధ్యక్షులు సిటీ కేబుల్ కిరణ్,ఐదవ బహుమతి దాతలు: యాపదిన్నె వి.కాశీరెడ్డి , మల్లెంపల్లె గోపాల్ యాదవ్ తెలుగుయువత నాయకులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు... అఖిల, రమాదేవి ,లావణ్య ,ఇందుమతి, ఇంద్రావతి ,సునీత ,భారతి వెంకటేశ్వరి ,ఉషారాణి ,జ్యోతి పూజిత, మల్లీశ్వరి ,ఎల్లమ్మ ,కావేరి, జైబ, గీత, మయూరి, మీనాక్షి ,మేఘన, సుమిత్ర, రామాంజనమ్మ, యశోద ,సవిత, ఆదిలక్ష్మి, మహమూద, రాధా, కళ్యాణి, కవిత,



అశ్విని, కళ్యాణి ,గాయత్రి ,జయలక్ష్మి, పూజ, ప్రసన్నలక్ష్మి, యశోద, సరోజ, లావణ్య ,మాధవి ,లత, అరుణ, సురేఖ, గీత, చాముండేశ్వరి ,మల్లీశ్వరి, అక్షయ ,అనిత ,అనురాధ ,ఇందిరా, ఉపాసన ,కళ్యాణి, చంద్రకళ, దీపిక ,ధనలక్ష్మి నాగవేణి ,నిత్యశ్రీ ,మేఘన ,రాజేశ్వరి, లలిత ,వరలక్ష్మి, సావిత్రి ,సుధామణి, స్వాతి, నిత్య, వనజ, విజయ, శిరీష, గంగా ,జోష? ,పద్మావతి, హరిత, పావని ,తనుశ్రా ,మోక్షిత ,లలిత ,దుర్గ, పల్లవి ,మల్లికా ,స్వప్న కవిత, లక్ష్మీదేవి, మంజుల, మధులత, సంధ్య ,రజిని, శకుంతల, పుష్పలత, సుహాసిని, అనంతమ్మ, దేవి ,బిందు ,మంజుల ,లాస్య, రాధమ్మ, లక్ష్మి, హరిత ,వెంకటలక్ష్మి ,శిరీష, స్వాతి, లక్ష్మీదేవి, పల్లవి, మంజుల ,మనిషా, సౌజన్య, రజిని ,రమాదేవి ,రాణి ,లక్ష్మీ, రేణుక, వసుంధర, మమత, అరుణ, కోకిల, తిరుమలమ్మ, పూజిత ,శివ, శిరీష ,మహేశ్వరి ,శ్రీదేవి, స్వాతి, హర్షశ్రీ, హారిక ,అమ ృత, లక్ష్మీదేవి, సావిత్రి, గాయత్రి పాల్గొన్నారు.

## అభినవ శంకరానద స్వామీ ఆధ్వర్యములో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు





**చాగలమర్రి. జనవరి 12 . పల్లె వెలుగు ):** నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రి గ్రామంలో స్థానిక శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామీ దేవస్థానంలో శ్రీ అభినవ శంకరానంద స్వామి ఆధ్వర్యములో ఆదివారం స్వామి వివేకానంద జయంతి సందర్బంగా వివేకానంద విగ్రహానికి ఆలయ ధర్మకర్త వేణుగోపాల్ రెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం అభినవ శాంకరానంద స్వామి మాట్లాడుతూ భారత దేశ ఖ్యాతిని, మన హైందవ సంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన మహనీయ వ్యక్తి స్వామి వివేకానంద అని పేర్కొన్నారు.తెలుగు పండిత్ లక్ష్మయ్య మాట్లాడుతూ నేటి సమాజంలో యువత వివేకానంద స్వామిని సూార్తిగా తీసుకొని మీరు కూడా భవిష్యత్తులో ఉజ్వలంగా ఎదగాలని కోరారు.దస్తగిరి మాట్లాడుతూ స్వామి వివేకానంద సేవలు మరవలేనివని , ఆయన స్మ ృతులు చిరస్మరణీయం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త వేణుగోపాల్ రెడ్డి , దస్తగిరి , లక్ష్మయ్య , ఆలయ కమిటీ సభ్యులు, హైందవ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ కాళికాదేవి ఆలయంలో ముగ్గుల పోటీలు

**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 12 పల్లె వెలుగు**



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పట్టణంలోని విశ్వరూప పారిశ్రామినగర్ వెలసిన శ్రీశ్రీ కాళికాదేవి ఆలయం నందు సోమవారం ఉదయం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు కాళికాదేవి ఆలయ నిర్వాహకులు అధ్యక్షులు దుర్గడ్డ రవీంద్ర చారి తెలిపారు సోమవారం ఉదయం ఉదయం 6 గంటలకు భోగి మంటలు తర్వాత ఉదయం 9-0నుండి 10:30 లోపల చిన్నారులకు 1వ సంవత్సరం నుండి 12 సంవత్సరాల వయస్సు పిల్లలకు శాస్త్ర ప్రకారంగా భోగి పళ్ళతో అందరికీ ఆశీర్వచనం పురోహితుల ద్వారా ఇస్తామని కావున ఈ కార్యక్రమానికి అందరూ మహిళా కమిటీ విశ్వబ్రాహ్మణ కమిటీ అందరూ సహకరించాలని కోరుతున్నాను బోగిపల్ల ఆశీర్వాదం కోసం చిన్నపిల్లలు ఎక్కువ సంఖ్యలో రావాలని కోరుచున్నాను ముగ్గుల పోటీలలో మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని అధ్యక్షులు దుర్గడ్డ రవీంద్ర ఆచారి తెలిపారు

## టిడిపి సభ్యత్వాలలో మొదటి స్థానంలో శ్రీశైలం నియోజకవర్గం.

**వెలుగోడు జనవరి 12 పల్లె వెలుగు** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో శ్రీశైలం నియోజకవర్గం 65 వేల సభ్యత్వాలతో నంద్యాల జిల్లాలో మొదటి స్థానంలో ఉందని వెలుగోడు పట్టణ టిడిపి అధ్యక్షుడు ఖలీల్ ఖాన్ అన్నారు. ఆదివారం నాడు

శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గొల్ల వీధిలో ,103 బూతు లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి చారు. నియోజవర్గంలో మొదటి. స్థానంలో వెలుగోడు మండల నిలవడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, తిమ్మయ్య, తిమ్మారెడ్డి, హరి, శీను తదితరులు పాల్గొన్నారు.



# ముగ్గుల పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 12 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో సంక్రాంతి పండుగ సందరరేగా మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదివారం ప్రారంభించారు. ఈ సందరరేగా ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన మహిళలు ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందరరేగా ముగ్గుల పోటీలను ఏర్పాటు చేయడం నిర్వాహకులను అభినందించారు సాంప్రదాయాలకు చిహ్నంగా సంక్రాంతి ముగ్గు పోటీలు అన్నారు ఈ పోటీలలో విజేతలైన వారికి ప్రధమ, ద్వితీయ,త ృతీయ బహుమతులుగా ఫ్రిజ్ ,కూలర్, వాషింగ్ మిషన్లను బహుమతులుగా అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



# అహోబిలంలో పారువేట ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన డీఎస్పీ రవికుమార్



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 12 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో ఈనెల 15 రాత్రి నుండి ప్రారంభం కానున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పారవేట ఉత్సవాల సందరరేగా ఏర్పాట్లను ఆళ్లగడ్డ డి.ఎస్.పి రవికుమార్, రూరల్ సీ.ఐ . మురళీధర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందరరేగా డి.ఎస్.పి రవికుమార్ మాట్లాడుతూ గత ఏడాది ఫార్మేట ఉత్సవాల సందరరేగా తొక్కిసలాటలో ఒక వ్యక్తి మ ృతి చెందడంతో ఈ ఏడాది ముందు జాగ్రత్తగా దేవస్థానం వారికి పలు కీలక సూచనలు చేశారు. ఫార్వేట ఉత్సవ పల్లకి తిరిగే ప్రాంతాలను డీఎస్పీ రవికుమార్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపా లన్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు






# నంద్యాల జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

**-కుటుంబ సభ్యులతో మరియు బంధుమిత్రులతో సంతోషంగా పండుగ జరుపుకోవాలి**

**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**




**నంద్యాల క్రైమ్ . జనవరి 12 . పల్లె వెలుగు** సంక్రాంతి పండుగ పురస్కరించుకుని నంద్యాల జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి, మీడియా సోదరులకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సంక్రాంతి పండుగ శు భాకాంక్షలను తెలియజేశారు.ఈ సంక్రాంతి పండుగ జిల్లా ప్రజలందరి జీవితాలలో నూతన కాంతులు, సంతోషాలు నింపాలని,తెలుగు సంస్క ృతి సంప్రదాయాల మేలవింపుతో కుటుంబసభ్యులు, బంధుమిత్రులు సంతోషంగా సంక్రాంతి పండుగను నిర్వహించుకోవాలని,చట్ట వ్యతిరేక కార్యకలాపాల జోలికి వెళ్లకుండా భోగి, మకరసంక్రాంతి, కనుమ పండుగలను ఆనందంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆకాంక్షించారు.

# మహానంది పుణ్యక్షేత్రంలో ప్రముఖులు పూజలు





**మహానంది జనవరి 12 పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారిని పలువురు ప్రముఖులు ఆదివారం దర్శించుకున్నారు.కర్నూలు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ దంపతులు,తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి పంచాక్షిరీ,మంచిర్యాల హైకోర్టు జడ్జి ముఖేష్,భీమవరం పీడీయం జడ్జి సురేష్ బాబు వారి కుటుంబ సభ్యులతో కలిసి మహానందికి వచ్చారు.ముందుగా వీరికి దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.అనంతరం వారు శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకొని అభిషేకార్చన పూజలు నిర్వహించారు.దర్శనం అనంతరం దేవస్థానం అధికారులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించగా ,వేద పండితులు వేద ఆశీర్వచనం అందించి,స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఐక్య ఉపాధ్యాయ పత్రిక పితామహుడు.. మైనేని వెంకటరత్నం



బనగానపల్లె పట్టణంలోని ప్రాంతీయ కార్యాలయంలో అధ్యక్షుడు ఎన్ ప్రతాప్ ఆధ్వర్యంలో మైనేని వెంకటరత్నం వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా సహ అధ్యక్షులు కే సత్య ప్రకాష్ మాట్లాడుతూ యుటిఎఫ్ మొట్టమొదటి ప్రధాన కార్యదర్శిగా, ఐక్య ఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులుగా మైనేని వెంకటరత్నం గారు సేవలందించారని కొనియాడారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అవినీతి అక్రమాలపై పోరాటం చేస్తూనే, యువ రచయితలకు కళాకారులకు దిక్సూచిగా పనిచేసినటువంటి వ్యక్తి మైనేని వెంకటరత్నం గారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షులు బి సుధాకర్ ఆర్థిక కార్యదర్శి విజయ్ కుమార్,, సహాధ్యక్షులు శ్రీ క ృష?య్య, కౌన్సిలర్లు పూజారి శ్రీనివాసులు, గోపాల్ ,సన్నన్న, రమేష్, చంద్రశేఖర్ అవుకు మండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే మల్లికార్జున ఎస్ లక్ష్మీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం లో మాజీ జెడ్ పి టి సి చాంద్ బాషా మృతి



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 12, పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలం కోట కందుకూరు గ్రామం టిడిపి అనుచరుడు, మాజీ జెడ్పిటిసి చాంద్ భాషా ఆదివారం రోడ్డు ప్రమాదంలో మ ృతి చెందారు. ఆళ్లగడ్డ నుండి తమ సొంత గ్రామమైన కోట కందుకూరు కు బైక్ లో వెళు తుండగా కర్నూలు కడప జాతీయ రహదారి పై పిరమిడ్ ధ్యాన కేంద్రం వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొని తీవ్ర గాయాలపాలయ్యారు.

హుటాహుటిన 108 అంబులెన్స్ లో ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మ ృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మ ృతునికి భార్య, ఇద్దరు కుమార్తేలు ఉన్నట్లు బంధువులు తెలిపారు. పోలీసులు పంచాణామ కార్యక్రమం నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం మ ృతదేహన్ని అప్పగించారు. టిడిపి అనుచరుడైన మ ృతుడు మాజీ జెడ్ పి టి సి సుద్దపల్లె చాంద్ బాషా మ ృతదేహన్ని చూసేందుకు టిడిపి నాయకులు, రామ్మోహన్ రెడ్డి ,శ్రీనివాసులు, నన్నే బాయి గారిజిలాని, పెద్ద ఎత్తున టిడిపి కార్యకర్తలు, బంధువులు, మిత్రులు తరలివచ్చారు. ఒక మంచి టీడీపీ కార్యకర్త అయిన మాజీ జడ్పిటిసి చాంద్ భాష మరణించడం జీరి?ంచుకోలేకపోతున్నారు ప్రభుత్వాసుపత్రి లో బంధువుల రోదనలు లతో మిన్నంటాయి పెద్ద కందుకూరు గ్రామంలో విష విషాదఛాయలు అమ్ముకున్నాయి.

# ముగ్గుల, గాలిపటం ఎగురవేయు పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 12, పల్లె వెలుగు** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో ఆదివారం మార్కెట్ కమిటీ ప్రాంగణం లో నిర్వహించిన ముగ్గుల, గాలిపటం ఎగరవేయు పోటీల లో గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సోదరి డాక్టర్ వసంత, డాక్టర్ సుజాత బహుమతులు ప్రధానం చేశారు. అంతకు ముందు ముగ్గుల పోటీలను ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ప్రారంభించి, పోటీదారులకు అల్ ది బెస్ట్ తెలిపారు. ముగ్గుల పోటీలో మొదటి బహుమతి ఆళ్లగడ్డ పాలసాగరనికి చెందిన జ్యోతి, రెండవ బహుమతి సిరివెళ్ల మండలం యర్రగుంట్ల గ్రామానికి చెందిన లక్ష్మీదేవి, మూడవ బహుమతి ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన భారతి లు అలాగే గాలిపటం ఎగరవేసే పోటీలలో మొదటి బహుమతి నంద్యాల పట్టణానికి చెందిన సాయి కార్తీక్ రెడ్డి, రెండవ బహుమతి ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన సురేంద్ర లు విజేతలుగా గెలుపొందారు.

# తిమ్మాపురం గ్రామంలో దోమల నివారణకు ఫాగింగ్ చర్యలు



**మహానంది జనవరి 12 పల్లె వెలుగు** తిమ్మాపురం గ్రామంలో దోమల నివారణకు ఫాగింగ్ చర్యలు చేపట్టినట్లు తిమ్మాపురం గ్రామ సర్పంచ్ కల్లె శ్రీలక్ష్మీ ,పంచాయితీ సెక్రటరీ భాస్కర్ తెలిపారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గ్రామంలో దోమల బెడద అధికంగా ఉన్నందున దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టామన్నారు.ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముగ్గులపోటీలు...



సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని బనగానపల్లే శ్రీ ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో బనగానపల్లె పట్టణంలోని కొండపేట అమ్మవారిశాలలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గాదంశెట్టి వేణుగోపాల్,ప్రధాన సెక్రటరీ శ్రీరామ వెంకట సుబ్రహ్మణ్యం, మారుతి గుండా రవిల పర్యవేక్షణలో మహిళా సంఘం సభ్యుల డాక్టర్ నూకల వాసవి, ఇల్లూరి వాణి, నల్లగట్ల ఉమామహేశ్వరిల ఆధ్వర్యంలో జరిగిన ఈ ముగ్గులపోటీల్లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.ముగ్గుల పోటీల న్యాయనిరే?తలుగా డాక్టర్ వాణి, శ్రీధర అరుణలు వ్యవహరించారు. పోటీల్లో విజేతలుగా గెలుపొందిన ఐత సుభాషినీ,వంకదారి సౌమ్య, ఎం నీరజలకు వరుసగా మొదటి బహుమతి కామాక్షి దేవి వెండి దీపాలు, ద్వితీయ బహుమతిగా రెండు చిన్న వెండి ప్రసాదం ప్లేట్లు, త ృతీయ బహుమతిగా వెండి కుంకుమ భరణి దాతల సహకారంతో అందజేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్య సంఘం మహిళలు, పెద్దలు పాల్గొన్నారు.

# పల్నాటి నాయకురాలు నాగమ్మ

(యదార్ధ వృత్తాంతంపై ప్రత్యేక కథనం.)

## 'నాయకురాలునాగమ్మ'

మంత్రాలయం జనవరి 13 పల్లె వెలుగు . అధికార దాహంతో అన్యాయంగా హత్యలు చేసిన బ్రహ్మనాయుకుడు, బాలచంద్రునే పల్నాటి వీరులుగా ప్రచారంలోకి తెచ్చారన్న సత్యం చరిత్రను తవ్వితే కానీ తేటతెల్లం కాదు. సుమారు వెయ్యేళ్ల కిందట యావత్ భరత ఖండంలోనే తొలి మహామంత్రిణిగా వెలుగొందిన వీరనారి మన నాగమ్మ. కొందరు చరిత్ర ద్రోహుల పుణ్యమా అని ఆమె ఒక యుద్ధోన్మాదిగా ప్రపంచానికి పరిచయం కావడం బాధాకరం. నాగమ్మ– బ్రహ్మనాయుడుల మధ్య జరిగిన పోరాట నేపథ్యం తెలిస్తే అసలు ద్రోహులు బయటపడతారు. నాగమ్మ పుట్టినిల్లు కరీంనగర్ జిల్లాలోని పెగడపల్లి మండలం ఆర. అక్కడ ఇప్పటికీ ఒక ఇంటిని నాగమ్మ గుడిగా స్థానికులు భావిస్తారు. ఆమె వారి గుండెల్లో కొలువుదీరి ఒక గ్రామదేవతలా నిత్యపూజలు అందుకుంటుంటే చిత్రంగా ఆమె మెట్టినింటి ఆంధ్రాలో తననొక యుద్ధోన్మాదిలా భావించే పరిస్థితులున్నాయి. చరిత్ర పుస్తకాల్లోనేకాదు, సినిమాల్లోనూ నాగమ్మ వ్యక్తిత్వాన్ని అవమానించారు. ఏకంగా ఓరక్తం రుచి మరిగిన రాక్షసిలా చిత్రీకరించారు. ఎందుకిలా జరిగింది..? చరిత లోతుల్లోకి వెళితే అసలైన, ఆసక్తికరమైన విషయాలు తెలుస్తాయి. అప్పుడు ఆ ప్రశ్నలకు సమాధానాలు లభిస్తాయి. అది 12వ శతాబ్దం... క్రీ.శ. 1176–2 మధ్య కాలం (12వ శతాబ్ది)లో జరిగినట్లుగా భావిస్తున్న 'పల్నాటియుద్ధం' గురించి తెలియని వారుండరు. సినిమాల పుణ్యమాని అది మరింత జనంలోకి వెళ్లింది. కానీ, అందులో నాగమ్మ, వ్యక్తిత్వం గురించిన వక్రీకరణలే అభ్యంతరకరంగా ఉన్నాయి. ఆయుద్ధంలో నిజానికి అసలైన విజేత నాయకురాలు నాగమ్మ. ఇది చారిత్ర క సత్యం. నాగమ్మది కరీంనగర్ జిల్లా పెగడపల్లి మండలం ఆర. అసలు నాగమ్మ ఆర నుంచి పల్నాడు చేరడమే ఒక విశేషమైతే, తన అసాధారణ ప్రతిభా పాటవాలతో అక్కడి రాజాస్థానంలో మంత్రి కావడం, ప్రజారంజకంగా పరిపాలించి, తన జీవితాంతం శాంతి కోసం పరితపించడం, చివరకు సర్వం త్యజించి, తన మూలాలు వెతుక్కుంటూ పుట్టినూరికే చేరుకోవడం, స్థానికుల ద ృష్టిలో ఒక 'దేవత'లా పూజలు ఆందుకోవడం– ఇవన్నీ కనుమరుగై ఉన్న కఠిన సత్యాలు. ఆమె వాస్తవ కథను కొందరు సీమాంధ్ర కవులు, రచయితలు, చరిత్ర కారులు వక్రీకరించడమే అసలు విషాదం. నమ్ముకున్న ప్రజలకు ప్రేమామ ృతం పంచిన మానవతామూర్తి నాగమ్మను యుద్ధోన్మాదిలా చిత్రీకరించడం వెనుక పెద్ద కుట్రే జరిగిందన్న విమర్శలున్నాయి. నాడు సైతం రాజ్యమేలిన ప్రాంతీయ విద్వేషమే నాగమ్మను దుర్మార్గురాలిగా చిత్రీకరించేందుకు కారణమైందనిపిస్తోంది. దీనికి పురుషాధిక్య భావజాలమూ తోడైందని పరిశీలకులు అంటున్నారు. నాటి పల్నాడులో ఏం జరిగింది? నాగమ్మ నాయకురాలుగా ఎదగడానికి ముందు నేటి తెలంగాణలో పుట్టిన ఒక సాధారణ రైతు ఆడబిడ్డ. ప్రస్తుత కరీంనగర్ జిల్లాలోని ఆర ఆమె జన్మించింది. తండ్రి రామిడ్డి. నాగమ్మ చిన్నతనంలోనే తల్లిని కోల్పోయింది. దీంతో కరువు కాటకాల కారణంగా రామిడ్డి తన ఏడేళ్ల కూతురు నాగమ్మను తీసుకొని పల్నాడు (నేటి గుంటూరు జిల్లా) రాజ్యంలోని జిట్టగామాల పాడులోని తన బావమరది మేకపోతు జగ్గాడ్డి వద్దకు వలస వెళ్లాడు. అక్కడే భూములు కొని మోతుబరి రైతుగా స్థిరపడ్డాడు. తన దాత ృత్వగుణంతో అతను చుట్టుపక్కల గ్రామాల్లో మంచి పేరు సంపాదించాడు. తన ఏకైక కూతురు నాగమ్మను కొడుకులా చూసుకుంటూ గోపన్న అనే గురువును నియమించి, చదువుతో పాటు గుర్రపు స్వారీ, కత్తి యుద్ధం, ధనుర్విద్యలో ఆమెకు శిక్షణ ఇప్పించాడు. నాగమ్మ తెలుగు, కన్నడ, తమిళ భాషల్లో ప్రావీణ్యం సంపాదించింది. తత్వ, రాజనీతి శాస్త్రాలను అధ్యయనం చేసింది. అనంతరం ఆమెను జగ్గాడ్డి కొడుకు సింగాడ్డికిచ్చి పెళ్లి చేయగా, మూడు రోజులకే భర్త మ ృత్యువాత పడ్డాడు. ఆ సమయంలో పల్నాడును అనుగురాజు పరిపాలిస్తున్నాడు. ఆయన మంత్రి దొడ్డనాయుడు. పల్నాడులో రాజులు నామమాత్రు లు, కాగా పరిపాలనంతా మంత్రుల కనుసన్నల్లో, వారి ఆదేశాను సారం జరిగేది. ఈక్రమంలో రామిడ్డి పొలంలో దొడ్డనాయుడు అక్రమంగా చెరువు నిర్మాణం తలపెట్టాడు. ఈప్రయత్నాన్ని రామిడ్డి, జగ్గాడ్డి అడ్డుకోగా అప్పుడు జరిగిన ఘర్షణలో జగ్గాడ్డి ప్రాణాలు కోల్పోయాడు. వారు అంతటితో ఊరుకుంటే పోయేది. కానీ అలాకాక ఇంకా ఆగ్రహం అణచుకోలేక దొడ్డనాయుడి రెండో కొడుకు బ్రహ్మనాయుడు రామిడ్డిని సైతం కిరాతకంగా హతమారుస్తాడు. ఇలా యుక్తవయస్సు నాటికే తండ్రినీ, నిలువ నీడ నిచ్చిన మేనమామను, (అప్పటికే) భర్తను కోల్పోయిన నాగమ్మ గుండెను రాయి చేసుకుని బతుకీడ్చింది. స్థానికుల తలలో నాలుకలా మెలగుతూ, వారి మధ్య తగాదాలు పరిష్కరిస్తూ ప్రజల మనిషిగా గుర్తింపు పొందింది. ఓ రోజు నల్లమల అడవుల్లో వేటకు వెళ్లిన అనుగురాజు, ఆయన సేన, పరివారం తిరుగు పయనమైనారు. నాగమ్మ వారికి స్వయంగా జిట్టగామాల పాడులో సేద దీరేందుకు చలువ పందిళ్ల ఏర్పాటు చేసింది. తాగునీరు, భోజన వసతి కల్పించింది. అనుగురాజు ఆనందించి, ఏదైనా వరం కోరుకోమన్నాడు. 'ప్రజల కోసం ఏదైనా చేయవచ్చనే ఉద్దేశ్యం'తో 'ఏడు ఘడియలపాటు మంత్రి పదవి ఇమ్మని' అడుగుతుంది. 'సరేనన్న' అనుగురాజు నాగమ్మకు ఇష్టమైన సమయంలో



మంత్రి పదవి స్వీకరించే అవకాశం కల్పిస్తూ 'రాజపత్రం' రాసి ఇచ్చి వెళ్తాడు. పల్నాడుపై కన్నేసిన బ్రహ్మనాయుడు ఎలాగైనా పల్నాడు రాజ్యాన్ని హస్తగతం చేసుకోవాలనుకున్న బ్రహ్మనాయుడు, తన కుట్రలో భాగంగానే, అదును చూసి అనుగురాజును, అడ్డొచ్చిన కన్నతండ్రి మంత్రి దొడ్డనాయుడినీ దారుణంగా హతమారుస్తాడు. వాస్తవాలు తెలిసి పల్నాడు ప్రజలు బ్రహ్మనాయుడిపై తిరగ బడతారు. అనుగురాజు ఏడుగురు కొడుకుల్లో పెద్దవాడైన నలగామరాజు (అప్పటి కతడి వయస్సు 13 ఏళ్లు)ను సింహాసనంపై కూర్చోబెట్టి అన్నీ తానై రాజ్యపాలన చేస్తుంటాడు.బ్రహ్మనాయుని దురాగతాలు అంతటితో ఆగలేదు. రాజాస్థానాన్ని తన అనుయాయులతో నింపి, ఖజానానుకొల్లగొడుతుంటాడునలగామరాజునూ, పల్నాటి ప్రజలను రక్షించాలనే ఉద్దేశ్యంతో నాగమ్మ రంగ ప్రవేశం చేస్తుంది. అలా మొదలవుతుంది అసలు పోరాటం. అనుగురాజు రాసిచ్చిన రాజపత్రంతో వచ్చి, ఏడు ఘడియల మంత్రి పదవిని అడుగుతుంది. బ్రహ్మనాయుడికి ఇష్టం లేకపోయినా తన తండ్రి మాటను నెరవేర్చాల్సిందేనని నలగామరాజు పట్టుబట్టడంతో అతడు ఒప్పుకోక తప్పలేదు. అలా మంత్రి పదవిని దక్కించుకున్న నాగమ్మ, తనకున్న అపారమైన తెలివితేటలు, తాత్కాలిక మంత్రిగా వచ్చిన అధికారాలతో అంతఃపుర దొంగల ఆటకట్టిస్తుంది. బ్రహ్మనాయుడి నేత ృత్వంలో అతడి అనుయాయులు కొట్టేసి, నేలమాళిగల్లో దాచిన సొత్తునంతా అణా పైసాతో సహా తిరిగి ఖజానాకు చేరుస్తుంది. తనకు తెలియకుండా తన ఆస్థానంలో జరిగిన ఈచీకటి కోణానికి బ్రహ్మనాయుడే సూత్రధారుడని తెలుసుకున్న నలగాముడు, అతడిని మంత్రి పదవి నుంచి తొలగించి, ఆ స్థానంలో నాగమ్మనే శాశ్వత మంత్రిణిగా నియమిస్తాడు. నాగమ్మ మేథస్సు, కార్యదక్షత, అచంచల రాజభక్తికి ఈ సంఘటనే తార్కాణం. నాగమ్మ ఇక వెనుదిరిగి చూడలేదు. అత్యంత సాహసోపేత నిర?యాలతో, ప్రజారంజకంగా పల్నాడును పాలించినట్లు చారిత్ర క ఆధారాలు స్పష్టం చేస్తున్నాయి. ఆమె కాలంలో పల్నాడు చుట్టుపక్కల ఉన్న అనేక దేశాలతో దౌత్య సంబంధాలు మెరుగుపడ్డట్లు శ్రీనాథ కవి రాసిన 'పలనాటి వీరచరిత్ర' స్పష్టంగా చెబుతోంది.రెండు ముక్కలైన రాజ్యం కోల్పోయిన మంత్రి పదవిని దక్కించుకునేందుకు బ్రహ్మనాయుడు పల్నాడును రెండు ముక్కలు చేయడానికే కుట్ర పన్నుతాడు. అనుగు రాజుకు ముగ్గురు భార్యలు కాగా, అందులో చివరిదైన మైలమదేవికి పుట్టింటి భరణంగా వచ్చిందే పల్నాడు. అందులోనూ అనుగురాజు ఏడుగురు కొడుకుల్లో మైలమదేవికి పుట్టిన నలగామరాజే పెద్దవాడు. కనుక న్యాయంగా రాజ్యం నలగామరాజుకే చెందాలి. కానీ, ఎలాగైనా అధికారం దక్కించుకోవాలని అనుగు రాజు మొదటి భార్య వీరవిద్యలదేవిని రెచ్చగొట్టి, రాజ్యంలో వాటా కోరుతాడు. ఇది ఏ మాత్రం న్యాయ సమ్మతం కాకపోయినా నాగమ్మ, నలగామరాజుల మంచితనంతో బ్రహ్మనాయుడి కోరిక నెరవేరుతుంది.పల్నాడు కాస్తా గురజాల, మాచర్లగా విడిపోతుంది. అలా మాచర్ల రాజ్యం వీరవిద్యల దేవి పెద్ద కొడుకు పెదమలి దేవుడికి వస్తుంది. అక్కడ మంత్రి పదవి దక్కించుకున్న బ్రహ్మనాయుడు, ఆబాలుడి పేరుతో రాజ్యపాలనను తన చేతుల్లోకి తీసుకుంటాడు. ప్రముఖ సీమాంధ్ర చరిత్రకారుడు డా? బీఎస్ఎల్ హనుమంతరావు "హైహయ వంశాన్ని (అనుగురాజుది) రూపుమాపి తన వంశాన్ని నెలకొల్పడమే బ్రహ్మన్న ఆశయం. ఇది గ్రహించిన నాగమ్మ గురజాల– మాచర్ల సమైక్యానికి తుదికంటా ప్రయత్నించింది" అని తన 'ఆంద ృ ల చరిత్ర' పుస్తకంలో రాయడం ఇక్కడ గమనార్హం. తాను దైవాంశ సంభూతుడను అనీ, తనది విషు? అంశ అని తరచూ చెప్పుకునే బ్రహ్మనాయుడు, ఆవిషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, తన వైరిపక్షానికి చెందిన నాగమ్మను దుర్మార్గురాలిగా చిత్రీకరించేందుకు కుట్ర పన్నాడు. 'వీరవిద్యా వంతులు' (మహారాణి) పేరుతో ఓవర్గాన్ని ఏర్పాటు చేశాడు. వీళ్లు బ్రహ్మనాయుడికి లేని గొప్పలు ఆపాదిస్తూ, కల్పనలు జోడిస్తూ, నాగమ్మను దుష్టురాలిగా చూపుతూ తమ గేయగాథల ద్వారా మాచర్ల, చుట్టుపక్కల రాజ్యాల్లో విచ్చలవిడి ప్రచారానికి దిగారు. నేటికీ వంశపారం పర్యంగా ఈ వ ృత్తిని నిర్వహిస్తున్న వారున్నారు.

**కోడి పందెం దురాలోచన** ఎలాగైనా పలనాడును దక్కించుకోవాలనే దురాలోచనతో బ్రహ్మనాయుడు కోడిపందాన్ని తెరపైకి తెస్తాడు. నానా తంటాలు పడి నలగామ రాజును, పెదమలిదేవుడినీ ఇందుకు ఒప్పిస్తాడు. పందెంలో ఓడినవారు రాజ్యాన్ని వదిలి, ఏడేళ్లు అరణ్యవాసం చేయాలనేది నిబంధన. అయితే, బ్రహ్మనాయుడు తలచిందొకటి కాగా జరిగింది మరొకటి. నాగమ్మ చేతిలో చిత్తుగా ఓడిన బ్రహ్మనాయుడు అవమానభారంతో వెనుదిరుగుతాడు. 'నాగమ్మ మంత్రతంత్రాలతో కోడిపందెం నెగ్గిందంటూ' దుష్ప్రచారానికి దిగుతాడు. ఆ తర్వాత ఒప్పందాన్ని తుంగలో తొక్కుతాడు. అరణ్యవాసం చేయకుండా మాచర్లలోనే ఉండి కప్పం చెల్లిస్తానని కాళ్లబేరానికి దిగుతాడు. ఆ తర్వాత దానినీ నిలిపేసి, కయ్యానికి కాలుదువ్వుతాడు. నాగమ్మ సేనల చేతిలో చిన్నపాటి యుద్ధంలో ఒకసారి ఓటమి చవిచూశాక, కేవలం మూడేళ్లే వనవాసం చేసి, తమ రాజ్యం తమ కివ్వమని పెదమలిదేవుడి అల్లుడు అలరాజును దూతగా పంపుతాడు. 'తెలివైన అలరాజు బతికుంటే ఎప్పటికైనా తనకు ప్రమాదమని' అతని హత్యకే కుట్ర పన్నుతాడు. రాయబారానికి వెళ్లి తిరిగి వస్తున్న ఆరాజును దారుణంగా హతమార్చి నేరాన్ని నాగమ్మపైకి నెడుతాడు. ఇలా పరిస్థితి కాస్తా యుద్ధానికి దారి తీయడంతో గెలిచే అవకాశమున్నా పెద్ద మనస్సు చేసుకున్న నాగమ్మ, మాచర్లను బ్రహ్మన్న వర్గానికే అప్పగించేందుకు సమ్మతిస్తుంది. కానీ, బ్రహ్మనాయుడి కొడుకు బాలచంద్రుడి దురుసు ప్రవర్తనతో సంధి కాస్తా విఛిన్నమవుతుంది.

రెండు రాజ్యాల మధ్య గల కార్యమపూడి (కారంపూడి) వద్ద యుద్ధం జరుగుతుంది. అశ్వరూఢియైన నాగమ్మ స్వయంగా యుద్ధంలో పాల్గొని బ్రహ్మనాయుడిని హత మారుస్తుంది. ఈ సందరానికి సంబంధించి 'శీలం బ్రహ్మనాయుడు ఒగు' అని శ్రీనాథుడి పల్నాటి వీరచరిత్ర పుస్తకంలో (ఈ రాతప్రతులు తిరుపతి ప్రాచ్యలిఖిత గ్రంథాలయంతోపాటు మద్రాసు ప్రాచ్యలిఖిత భాండాగారం లోనూ ఉన్నాయి) స్పష్టంగా ఉన్నా, చాలామంది సీమాంధ్ర కవులు, రచయితలు, చరిత్ర కారులు మాత్రం బ్రహ్మనాయుడు, తాను స్త్రీతో యుద్ధం చేయలేక, నాయకురాలిని క్షమించి, ప్రాణభిక్ష పెట్టాడని రాశారు.

నలగామరాజుపై కరుణ జూపి, రాజ్యాన్ని అతడికే అప్పగించి, గుత్తికొండ బిలంలో తపస్సు చేసుకునేందుకు వెళ్లినట్లు చిత్రీకరించారు. ఈ 'పల్నాటి యుద్ధం'పై వచ్చిన రెండు చలన చిత్రాల్లోనూ (1947లో ఒకటి, 1967లో మరొకటి) ఇదే వక్రీకరణ జరిగింది. బ్రహ్మనాయుడిని హీరోగా, నాగమ్మను విలన్గా చూపి, అసలు చరిత్ర కే వక్రభాష్యం చెప్పారు. 300 ఏళ్లు గేయగాథ రూపంలోనే! 'పల్నాటి వీర చరిత్ర' నిజానికి 300 ఏళ్లపాటు గేయగాథ రూపంలో ప్రజల నోళ్లలో నానుతూ వచ్చింది. అనంతరం 15వ శతాబ్దంలో మొట్టమొదట శ్రీనాథ కవి సార్వభౌముడు పల్నాటి ప్రాంతమంతా పర్యటించి, జన బాహుళ్యంలో వినపడుతున్న గాథను 'పలనాటి వీరచరిత్ర' పేరిట కావ్యీకరించాడు. ఆ మహాకవి ఒక సందరలో నాగమ్మ గురించి.."రెడ్డీ వారి పడతి యనంగ ఎలిమి జగ్గాడ్డి వేడుక పుత్రి మేక పోతుల రెడ్డి మేనకోడలును ఆర్వెల్లి వారింటి అమరుకోడలును

**తరుణి నాగమయను తక్షణమందు" అని రాశాడు.**

ఇందులో నాగమ్మ స్వగ్రామం ఆర ప్రస్తావన ఉంది. ఇలా శ్రీనాథుడి తర్వాత ఇప్పటి వరకు అనేక మంది కవులు, రచయితలు, నవలాకారులు ఈ చారిత్ర క గాథను అనేక విధాలుగా ఆవిష్కరించారు. అయితే వీరిలో ప్రారంభానికి ముందే బ్రహ్మనాయుడి పక్షం వహించినవాళ్లే ఎక్కువ.

సహజంగానే వీరు నాయకురాలిని దుర్మార్గురాలిగా చిత్రీకరించేందుకు శాయశక్తులా ప్రయత్నించారు. నాగమ్మ మహిళ కావడం, వేరే ప్రాంతం నుంచి వలస రావడమే ఇందుకు కారణాలని ఆంధ్ర చరిత్ర కారులు, మేథావులు కూడా బహిరంగంగా ఒప్పుకున్నారు. కవులు, రచయితలు బ్రహ్మనాయుడికి లేని కీర్తి ఆపాదించే క్రమంలో చేసిన తప్పులే నాయకురాలు ఎంత గొప్పదో లోకానికి తెలియజెప్పాలనుకునే వారికి అస్త్రాలయ్యాయి.

**ఐదేళ్లకోసారి నాగమ్మ జాతర** 'పల్నాటి చరిత్ర' మొత్తం తిరగేస్తే నాయకురాలు ఏనాడూ పదవి కోసం పాకులాడినట్లు గానీ, యుద్ధోన్మాదిలా గానీ కనిపించదు. శ్రీనాథుడే స్వయంగా చెప్పినట్లు మంత్రిగా ఉండగా, చుట్టుపక్కల దేశాలతో నాగమ్మ నడిపిన దౌత్య సంబంధాలు ఆమె శాంతి కాముకురాలేనన్న విషయాన్ని స్పష్టం చేశాయి. బ్రహ్మన్న కుట్రతో పల్నాడు విఛిన్నం అయినా, కోడి పందెంలో ఓడి, ఒప్పందాలను ఉల్లంఘించినా, అతడి వర్గంతో నాగమ్మ సంధికే సిద్ధమైంది. తాను నిత్యం శాంతి, సౌభ్రాత ృత్వాల కోసం తపించినా ఎదుటి పక్షం రక్తపాతాన్నే కోరుకోవడంతో విరాగియై, పల్నాడును వదిలి స్వగ్రామం ఆర చేరింది. శేష జీవితాన్ని ప్రజాసేవలో, దైవ చింతనలో గడిపింది. ఆపదలో ప్రజలకు అండగా నిలిచి, వారికి ఆరాధ్య దైవమైంది. అందుకే నాగమ్మ మరణించి వెయ్యేళ్లవుతున్నా అక్కడి ప్రజలు ఆ ఇంటినే దేవాలయంగా మార్చి ఆమె విగ్రహాన్ని ప్రతిషి'ంచి, నిత్యపూజలు చేస్తున్నారు. ఐదేళ్లకోసారి అక్కడ పెద్ద ఎత్తున జాతర కూడా నిర్వహిస్తున్నారు. కాగా, కరీంనగర్ జిల్లాకు చెందిన డాక్టర్ మలయశ్రీ లాంటి ఒకరిద్దరు రచయితలు తప్ప ఎవరూ నాగమ్మను గురించి రాయలేదు. ఇక మన నేతలు, అధికారులకైతే నాయకురాలి గురించి గానీ, ఆర గురించి గానీ అస్సలు తెలిసినట్టు లేదు. ఈ గ్రామంలోని వందల ఏళ్ల నాటి 'నాగమ్మ గుడి' శిథిలావస్థకు చేరుకుంటున్నా పురావస్తు శాఖాధికారులు అటు వైపు కన్నెత్తి చూడటం లేదు. ఈ ప్రశ్నలకు బదులేది? బ్రహ్మనాయుడి తండ్రి దొడ్డనాయుడు నాగమ్మ మేనమామ జగ్గాడ్డినీ, బ్రహ్మనాయుడు ఆమె తండ్రి రామిడ్డిని అతి కిరాతకంగా హతమార్చారని సీమాంధ్ర చరిత్ర కారులు రాశారు. మరి, ఓ సామాన్య రైతులను అకారణంగా హత్య చేసిన బ్రహ్మనాయుడు హంతకుడు కాకుండా దేవుడెట్లా



అయ్యాడు? బ్రహ్మనాయుడు సింహాసనానికి నమస్కరించాడట! అప్పుడు సింహాసనం బద్దలై, అందులో ముక్క గుచ్చుకొని అనుగురాజు మరణిస్తాడట! ఇంత అశాస్త్రీయంగా చెప్పేకంటే అధికార దాహంతో బ్రహ్మనాయుడు అనుగు రాజును, అడ్డం వచ్చిన దొడ్డనాయుడినీ హతమార్చాడని చెప్పవచ్చు కదా? బ్రహ్మనాయుడు చేసిన హత్యల గురించి 'ఐబిడ్' అనే తన పరిశోధనాత్మక గ్రంథంలో ప్రముఖ ఆంగ్ల చరిత్రకారుడు సీవెల్ ఇలా పేర్కొన్నాడు.–

ఎక్కడి నుంచో (తెలంగాణ) వచ్చిన నాగమ్మ కుట్ర పూరితంగా మంత్రి పదవి దక్కించుకుందని రాశారు. అనుగురాజే ఇష్ట పూర్వకంగా రాజపత్రం రాసిచ్చాడనీ, నలగామరాజు కావాలనే శాశ్వత మంత్రిగా ఉండి పొమ్మన్నాడనీ చెప్పిందీ వాళ్లే! అలాంటప్పుడు నాయకురాలిది కుట్ర ఎలా అవుతుంది?నాగమ్మ మంత్రతంత్రాలతో కోడిపందెం నెగ్గిందనడం అశాస్త్రీయమైన ఆరోపణ కాదా? కోడి పందెంలో ఓడిపోయిన బ్రహ్మనాయుడు ఒప్పందాన్ని కాలరాసి, వనవాసం చేయకుండా రాజ్యాన్ని అంటి పెట్టుకున్నప్పుడు పెద్దమనస్సుతో క్షమించిన నాగమ్మ యుద్ధోన్మాది ఎట్లా అవుతుంది? మాచర్లను బ్రహ్మనాయుడి పక్షానికే అప్పగించేందుకు నాగమ్మ అంగీకరించినా, బ్రహ్మనాయుడి కొడుకు బాలచంద్రుడి దుందుడుకు చర్యల వల్ల సంధి విఛిన్నమై, యుద్ధానికి దారి తీస్తే ఆపాపం నాగమ్మదేనని రాయడం ఎంతవరకు సమంజసం?బ్రహ్మనాయుడు, తాను స్త్రీతో యుద్ధం చేయలేక, నాయకురాలిని క్షమించి, ప్రాణభిక్ష పెట్టాడనీ, అన్నీ త్యజించి గుత్తికొండ బిలంలో తపస్సు చేసుకునేందుకు వెళ్లాడనీ రాశారు. మరి తొలికావ్యం 'పల్నాటి వీరచరిత్ర'లో 'శీలం బ్రహ్మనాయుడి ఒగు' అని శ్రీనాథుడే రాశాడు కదా. (ఇక్కడ 'ఒగు' అంటే 'మరణించు' అని అర్థం). బ్రహ్మనాయుడు నాగమ్మ చేతిలో మరణించిన విషయాన్ని జీరి?ంచుకోలేక అల్లిన కట్టుకథే 'క్షమించి వదిలేయడం'. క్షమించి వదిలేస్తే యుద్ధానంతరం పలనాడు రాజ్యానికి నాగమ్మ పక్షానికి చెందిన నలగాముడే రాజెందుకవుతాడు? ఈ మాత్రం తర్కం లేకపోతే ఎట్లా? ఈ ప్రశ్నలన్నింటికీ సదరు చరిత్ర కారులే సమాధానం చెప్పాలి. తెలంగాణలోని బుడగ జంగాలు చెప్పే కొండ్రా యుడి కథలో నాయకురాలు స్వగ్రామం తిరిగి వచ్చిన ప్రస్తావనా ఉంది. ఏడేండ్ల ప్రాయంల ఎగిరిపోయిన చిలక

యాడుందో ఏమైందో ఎరికలేక పోయెరా ముసల్దయి వచ్చింది అమ్మోరి తీరునా అందరినీ పసిగట్టి అడిగించినాది

**నాయకురాలైనడిపించినాది...'** నాగమ్మ తెలంగాణలో పుట్టి, పల్నాడుకు వలసవచ్చి మంత్రిగా ఎదిగిందనీ, యుద్ధం తర్వాత తిరిగి స్వగ్రామం ఆర వెళ్లిపోయిందని సీమాంధ్ర చరిత్ర కారులు, పరిశోధకులే ధ్రువీకరించారు. డా? కలవల వెంకట సుబ్బారావు, తన 'భక్తి పలనాటి వీర చరిపూత'లో, డా? తంగిరాల సుబ్బారావు తన 'పల్నాటి వీర కథాచక్షికం'లో 'నాయకురాలు నాగమ్మది కరీంనగర్ జిల్లాలోని పెగడపల్లి మండలం ఆర గ్రామమని' రాశారు. గురజాలకు చెందిన గుర్రం చెన్నాడ్డి నాగమ్మ జాడను వెతుకుతూ స్వయంగా ఆర వచ్చి, ఆమె తెలంగాణ బిడ్డేనని నిగ్గు తేల్చాడు. 1992లో వెలువరించిన తన పరిశోధనా గ్రంథం 'పలనాటి చరిత్ర 'లో నాగమ్మ పుట్టుపూర్వోత్తరాలను ఆయన పొందుపరిచారు. మరో పరిశోధకుడు వై.హెచ్.కె. మోహన్రావు కూడా 'చరిత్ర దాచిన పల్నాటి ప్రామాణిక దర్పణం–తొలి మహా మంత్రిణి నాయకురాలు నాగమ్మ' అనే పుస్తకంలో నాగమ్మ జన్మస్థలం కరీంనగర్ జిల్లా ఆర అని నిరూపించారు. తెలంగాణ లోని బుడగజంగాల కథల్లోనూ ఈమేరకు స్పష్టంగా ఉన్నా ఎందుకో కొందరు రచయితలు, చరిత్ర కారులు ఈ విషయాన్ని పెద్దగా పట్టించుకోలేదు. అంతటి వీరవనిత శిలా విగ్రహం గోనెగండ్ల మండలం పరోధిలోని బైలుప్పల గ్రామంలో ఉండటం విశేషం

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com